నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 17-11-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 84 | పేజీలు:4 | వెల: రూ.1/-

పునీత్ కి కర్నాటక రత్నఅవార్డ్.. సంస్మరణ సభకు 1500మంది అతిథులు..

హైదరాబాద్ ,నవంబర్ 16:దివంగత నటుడు..కన్నడ పవర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ కి కర్ణాటక రత్న అవార్డు ఇవ్వనున్నట్లుగా కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. బాలనటుడిగా జాతీయ అవార్డు అందుకున్న ఏకైక అబ్బాయి పునీత్ అని.. తనకు చిన్నప్పటి నుంచి పునీత్ తెలుసునని.. చిన్నవయసులోనే అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించాడని ముఖ్యమంత్రి అన్నారు.పునీత్ మృతి చెంది రెండు వారాలు పూర్తి కావోస్తున్నా ఇప్పటికీ ఆయన సమాధి వద్దకు వేలాదిగా అభిమానులు తరలివస్తున్నారు. కేవలం రీల్ హీరోగానే కాకుండా.. నిజ జీవితంలోనూ పునీత్ హీరోనే. సామాజిక సేవలతోపాటు.. ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలిచారు. దివంగత నటుడు పునీత్ రాజ్ కుమార్ గౌరవార్థం.. నేడు సంస్మరణ సభ నిర్వహిస్తున్నారు.

ఆయన చేసిన సేవలను.. సంస్మరణ సభలో వెల్లడించనున్నారు. దాంతో నేడు కన్నడ చిత్రపరిశ్రమను తాత్కాలికంగా మూసివేశారు. దాదాపు ఈ సభను 3 గంటలపాటు నిర్వహిస్తారు. బెంగుళూరులోని ప్యాలెస్ గ్రౌండ్స్ లో సాయంత్రం 6 గంటల వరకు పునీత్ నమన అనే పేరుతో ఈ సంస్మరణ సభ కార్యక్రమాన్ని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఈఅఅ), శాండల్ వుడ్ ఫిల్మ్ యాక్టర్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్స్ కలిసి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైతోపాటు పలువురు మంత్రులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి పునీత్ కుటుంబసభ్యులు సైతం వచ్చారు. దాదాపు ఈ కార్యక్రమానికి 1500 మంది అతిథులు విచ్చేశారు. కోలీవుడ్ సినీ ప్రముఖులతోపాటు.. టాలీవుడ్ సినీ ప్రముఖులు కూడా హాజరయ్యారు.

ఏండ్లుగా వంశ పాలనలో కేంద్రం, యూపీ..

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపై నీళ్లు: మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 16:ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్రమోదీ మండిపడ్డారు. కేంద్రంలో, ఉత్తరప్రదేశ్‌లో ఏండ్లుగా వంశ పాలన కొనసాగిందని, కుటుంబపాలనల్లో యూపీ ప్రజల ఆకాంక్షలు అణిచివేతకు గురయ్యాయని ఆయన విమర్శించారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లో పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన అనంతరం సుల్తాన్ పూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఏండ్లుగా ఉత్తమాటలు చెప్పే ప్రభుత్వాలను చూశాం. గత ప్రభుత్వాలు రోడ్ కనెక్టివిటీ గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజలకు పారిశ్రామిక ప్రగతి గురించి కల్లబొల్లి మాటలు చెప్పాయి. దాంతో మౌలిక సదుపాయాల కొరత ఏర్పడి ఎన్నో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. గత ప్రభుత్వాలు ప్రజల బాగోగులు పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఎప్పుడూ విద్యుత్ కోతలు ఉండేవి. శాంతిభద్రతల పరిస్థితి సరిగా ఉండేది కాదు. అంతేగాక గత ముఖ్యమంత్రులు తమ ఇండ్లు ఎక్కడ ఉంటే అక్కడ మాత్రమే అభివృద్ధి చేసేవారు అని ప్రధాని వ్యాఖ్యానించారు.

అభివృద్ధి అనేది అంతటా ఒకేలా జరుగాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో వేగంగా అభివృద్ధి జరుగడం, మరికొన్ని ప్రాంతాలు దశాబ్దాలుగా వెనుకబడిపోవడం ఏ దేశానికైనా మంచిది కాదన్నారు. ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వం ఉన్నదని, ఈ డబుల్ ఇంజిన్ గవర్నమెంట్ హయాంలో అభివృద్ధి వేగంగా జరుగుతున్నదని అన్నారు. కొంతమంది తాము చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక అసహనం వ్యక్తం చేస్తున్నారని, అది సహజమేనని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. యూపీలో గత సర్కారు తనకు సహకరించలేదని, తనతో కలిసి నిలబడితే వాళ్ల ఓటు బ్యాంకు దెబ్బతింటుందనే భయం వారిలో కనిపించేదని ఆయన ఎద్దేవా చేశారు.

మూడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు : ఐఎండీ

న్యూఢిల్లీ, నవంబర్ 16: ఈ నెల 18న తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఎఓఆ) మంగళవారం తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం గురువారం పశ్చిమ దిశగా ప్రయాణించి బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు చేరుకుంటుందని అంచనా వేసింది. కర్ణాటక తీరంలో తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా మరో అల్పపీడనం కొనసాగుతుందని, రాబోయే 48 గంటల్లో పశ్చిమ ? వాయువ్య దిశగా కదులుతుందన్నారు. కర్ణాటక తీరంలో తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా మరో అల్పపీడనం కొనసాగుతుందని పేర్కొన్నది.

తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా దక్షిణ మహారాష్ట్ర, గోవా తీరాల మీదుగా ఉత్తర కొంకణ్ వరకు ఉపరితల ద్రోణి ఉందని చెప్పింది. వీటి ప్రభావంతో కోస్తాంధ్ర, దక్షిణ కర్నాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కోస్తాంధ్రలో రాబోయే ఐదు రోజులు, రాయలసీమలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, 18న తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, దక్షిణ కోస్తాంధ్రలో భారీ పడుతాయని చెప్పింది. దక్షిణ ఆంధ్ర నుంచి ఉత్తర తమిళనాడు వరకు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నది.

టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్ ,నవంబర్ 16:టీఆర్ఎస్ ఎల్పీ భేటీ సందర్భంగా తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

టీఆర్ఎస్ పార్టీ నుంచి పాడి కౌశిక్ రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, బండ ప్రకాష్ మంగళవారం అసెంబ్లీ సెక్రటరీకి నామినేషన్లను సమర్పించారు.

అతిపెద్ద డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్ ,నవంబర్ 16: తెలంగాణ విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియా జాయ్ పేరుతో మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఇండియా జాయ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌కు దేశం నలుమూలల నుంచి గేమింగ్, యానిమేషన్ రంగ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు హాజరయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్ ఇది.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఇండియా జాయ్ మంచి ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమం అని కొనియాడారు. దేశంలో రోజురోజుకు ఇంటర్నెట్ యూజర్లు పెరిగిపోతున్నారు. ఇమేజ్ సెక్టార్ ఏడాదికి 13.4 శాతం పెరుగుతోందని అంచనా ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటీటీ, గేమింగ్‌కు ఆదరణ పెరుగుతోందన్నారు. నేను కూడా ఓటీటీకి అభిమానిని అని తెలిపారు. వీక్షకులకు వినోదం ఇవ్వడంలో ఓటీటీ విజయవంతమైందన్నారు. రెండేండ్లలో కొత్తగా 10 వీఎఫ్ఎక్స్ సంస్థలు కొలువుదీరాయని గుర్తు చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 80 వీఎఫ్ఎక్స్ సంస్థలు ఉన్నాయి. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా నగరంలో అనేక గేమ్స్ రూపొందాయన్నారు. ఇమేజ్ టవర్‌ను 2023లో ప్రారంభించేలా కృషి చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

భూదాన్ పోచంపల్లి ప్రజలకు మంత్రి కేటీఆర్ అభినందనలు

హైదరాబాద్ ,నవంబర్ 16: ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న ప్రపంచ పర్యాటక సంస్థ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లిని ప్రపంచ ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో భూదాన్ పోచంపల్లి ప్రజలకు మంత్రి కేటీఆర్ అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు.

భారతదేశం నుంచి 3 గ్రామాలు పోటీ పడగా భూదాన్ పోచంపల్లి ఉత్తమ ప్రపంచ పర్యాటక గ్రామంగా ఎంపికైంది. డిసెంబర్ 2వ తేదీన స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో జరిగే యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ 24వ సెషన్‌లో భూదాన్ పోచంపల్లి గ్రామానికి అవార్డును ప్రదానం చేయనున్నారు. భూదానోద్యమంతో పోచంపల్లికి భూదాన్ పోచంపల్లిగా మారింది. సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా కూడా పోచంపల్లి పేరు సంపాదించింది. పోచంపల్లిలో నేసే ఇక్కత్ చీరలకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది.

హైకోర్టు ప్రాంగణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్..మొక్కలు నాటిన ప్రధాన న్యాయమూర్తి..

హైదరాబాద్ ,నవంబర్ 16:తెలంగాణలో మహోద్యమంలా ప్రారంభమైంది గ్రీన్ ఇండియా ఛాలెంజ్. ఎంపీ సంతోష్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభమై దేశ విదేశాలకి వ్యాపిస్తోంది. కాగా ఏజీ బిఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైకోర్టు ప్రాంగణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంతోష్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ,ఇతర న్యాయమూర్తులు ఏజీ బిఎస్ ప్రసాద్, అడిషనల్ ఏ జి జె.రామచందర్ రావు, కలిసి ఎంపీ సంతోష్ కుమార్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టిన ఎంపీ సంతోష్ కుమార్ ను సిజే సతీష్ చంద్ర శర్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తాను రైతు కుటుంబం నుండి వచ్చినట్టు గుర్తు చేసారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని ఇలాంటి కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకువెళుతున్నందుకు ఎంపీ సంతోష్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించారు.హైకోర్టు ప్రాంగణంలోని తాను జన్మించిన అప్పటి పాత ప్రభుత్వ జిజిఖానా ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణములో లో సిజే సతీష్ చంద్ర శర్మ ఇతర న్యాయమూర్తులతో కలిసి మొక్కలు నాటడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ సంతోష్ కుమార్ తెలిపారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా హైకోర్టు ప్రాంగణములో మొక్కలు నాటడం పట్ల న్యాయమూర్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.. కార్యక్రమంలో భాగంగా ఎంపీ సంతోష్ కుమార్ మొదటగా సిజే సతీష్ చంద్ర శర్మకి వృక్షవేదం పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క న్యాయమూర్తి కి వృక్షవేదం పుస్తకాన్ని బహుకరించారు..ఈ కార్యక్రమంలో జస్టిస్ రాజశేఖర్ రెడ్డి,జస్టిస్ పి.నవీన్ రావు,జస్టిస్ జి.శ్రీదేవి,జస్టిస్ శ్రీ సుధ, బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహ రెడ్డి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పొన్నం అశోక్ గౌడ్,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కళ్యాణ్ రావు,జీపీలు జోగినిపల్లి సాయి కృష్ణ,సంతోష్ కుమార్, పీపీలు, సీనియర్ న్యాయవాదులు ,స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్,ఫుడ్ కమిషన్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు..

మానేరు వాగులో గాలింపు ముమ్మరం చేయండి.. ఆదేశించిన కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): మానేరు వాగులో విద్యార్థులు గల్లంతైన ఘటనపై తెలంగాణ మంత్రి కేటీఆర్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు ఉదయాన్నే ఘటన గురించి జిల్లా కలెక్టర్ ఎస్పీతో ఆయన మాట్లాడారు. ఘటనా స్థలంలోనే ఉండి గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని వారికి ఆదేశాలిచ్చారు.

అలాగే గాలింపు చర్యల్లో సాయం చేసేందుకు హైదరాబాద్ నుంచి గజ ఈతగాళ్ల బృందాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో డీఆర్ఎఫ్ అధికారులతో కూడా కేటీఆర్ మాట్లాడారు. కాగా, మానేరు చెక్‌డ్యాం వద్ద గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

కరీంనగర్ నుంచి వచ్చిన రెస్క్యూ టీంతో కలిసి రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యార్థుల ఆచూకీ కోసం అధికారులు గాలిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి ఒక యువకుడి మృతదేహం లభ్యమైంది. అతన్ని 8వ తరగతి చదువుతున్న గణేష్‌గా గుర్తించారు. ఈ రోజు మరో విద్యార్థి మృతదేహం లభించింది.

మృతుడిని వెంకటసాయిగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. తాజాగా రాకేష్ మృతదేహం కూడా దొరికింది. సోమవారం నాడు మానేరు వాగు చెక్‌డ్యాంలో ఆరుగురు విద్యార్థులు గల్లంతైన సంగతి తెలిసిందే. మిగతా ముగ్గురు విద్యార్థులు అజయ్, క్రాంతి, మనోజ్ కోసం సహాయక బృందాల గాలింపు కొనసాగుతూనే ఉంది.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ మేలుగ 'శివసేన' కొరకు
చాలగ సేవల నొసంగి 'సామ్నా' లోనన్
"బాలా సాహెబు"గ నిలచి
తీలగ చెలువొందు "థాకరే"ను దలంతున్ !!

(నవంబర్ 17న శివసేన నేత బాల్‌థాకరే పుణ్య తిథి...)



–రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

బీసీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

హైదరాబాద్ ,నవంబర్ 16: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ నామోజు బాలాచారి తెలిపారు. సివిల్స్ రాయడానికి అర్హత గల బీసీ అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోగా http://tsbcstudycircle.cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి 28న స్క్రీనింగ్ టెస్టు నిర్వహించనున్నారు. మరిన్ని వివరాల కోసం బీసీ స్టడీ సర్కిల్ 040 -24071178లో సంప్రదించాలి.

బండిసంజయ్ పై కేసు నమోదు..

హైదరాబాద్ ,నవంబర్ 16: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా పర్యటన,శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని, ప్రజలు, రైతులకు ఇబ్బంది కలిగించారని సంజయ్ పై అభియోగం మోపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కేసు నమోదు అయింది.

నల్గొండ రూరల్,మాడుగుల పల్లి,వేములపల్లి పీఎస్ లలో కేసులు నమోదు అయ్యాయి.

లైఫ్ జాకెట్‌లో కోటి రూపాయల బంగారం..!

న్యూఢిల్లీ, నవంబర్ 16;: ఎంతమంది స్మగ్లర్లను కటకటాల వెనక్కి పంపినా బంగారం అక్రమ రవాణాకు మాత్రం ఫుల్‌స్టాప్ పడటంలేదు. తాజాగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి కస్టమ్స్ అధికారులు ఏకంగా రెండున్నర కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ బంగారం విలువ కోటి రూపాయలు ఉంటుందని అధికారులు చెప్పారు.

కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన వ్యక్తి ఓ కేసులో అరెస్టయ్యి దుబాయ్‌లో మూడేండ్లుగా నిర్బంధంలో ఉన్నాడు. తాజాగా జైలు నుంచి విడుదలై ఇవాళ స్పైస్‌జెట్ విమానంలో ఢిల్లీకి చేరుకున్నాడు. అయితే, విమానంలో తనకిచ్చిన లైఫ్ జాకెట్‌ను ఫ్లైట్ సీటు కిందే వదిలేసి కిందకు దిగాడు. ఇది గమనించిన కస్టమ్స్ అధికారులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

విమానం సీటు కింద వదిలేసిన లైఫ్ జాకెట్‌లో రెండున్నర కిలోల బంగారాన్ని గుర్తించి సీజ్ చేశారు. బంగారం సీటు కింద ఎందుకు దాచిపెట్టావని అధికారులు నిందితుడిని ప్రశ్నించగా.. తనకు ఆ బంగారం ఇచ్చిన వాళ్లు దాన్ని సీటు కిందే వదిలేయమని చెప్పారన్నాడు. కాగా, ఈ బంగారం స్మగ్లింగ్‌పై తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు శిక్షణ

కరీంనగర్, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు మంగళవారంనాడు కమీషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్లు కె రవీందర్, జయేష్‌రెడ్డిలు మాట్లాడుతూ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులుఏదైనా నేర సంఘటనకు సంబంధించిన సమాచారం అందిన అందిన వెంటనే సదరు ప్రాంతానికి సత్వరం చేరుకుని సేవలందించాలన్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో నిఘాను మరింత తీవ్రం చేయాలని చెప్పారు. పై విభాగాలకు చెందిన పోలీసుల వృత్తినైపుణ్యతపై రేటింగ్ నిర్వహించడం జరుగుతోందని, విధినిర్వాహణ సందర్భంగా ఏవైనా ప్రమాదాలు జరిగిన సమాచారం అందినట్లయితే భాధితులను సత్వరం ఆసుపత్రులకు తరలించి సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని చెప్పారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు టెక్నాలజీ వినియోగంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. విధినిర్వాహణ సందర్భంగా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంతోపాటు సదరు నేరస్థుల సమాచారం తీసుకోవాలని సూచించారు. అలవాటుపడిన నేరస్థులను రాత్రివేళల్లో తనిఖీచేయాలని చెప్పారు. ఏవైనా నేరసంఘటనలు జరిగినట్లయితే నేరస్థలంలో సాక్ష్యాధారాలు చెదిరిపోకుండా తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేరస్థలంలో సాక్ష్యాధారాలు చెదిరిపోయినట్లయితే జరిగే నష్టాలను వివరించాలని సూచించారు. విధినిర్వాహణ సందర్భంగా పోలీస్‌శాఖ ప్రజల భద్రత,రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ సమావేశాలను నిర్వహించాలని తెలిపారు. మాస్క్‌ల వినియోగం ద్వారా కలిగే ప్రయోజనాలతోపాటు సిసి కెమెరాల ప్రాధాన్యతని వివరించాలని సూచించారు.

ఒకవ్యక్తిని రక్షించిన లేక్‌పోలీసులు

మంగళవారంనాడు కరీంనగర్‌లోని లోయర్ మానేర్ జలాశయం(ఎల్‌యండి)లో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒకవ్యక్తిని లేక్ అవుట్‌పోస్ట్ పోలీసులు రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎస్‌డి అబ్దుల్‌ఖాదర్(33)) ఆటోనడుపుతూ జీవనాన్ని సాగిస్తున్నాడు. తరచూ కుటుంబ తగాదాలు జరుగుతుండటంతో జీవితం విరక్తిచెంది డ్యాంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ దృశ్యాన్ని గమనించిన గస్తీలో ఉన్న పోలీసులు సదరు ప్రాంతానికి చేరుకుని అతడిని నిలువరించారు. వెంటనే ఎస్ఐ వి వెంకటరెడ్డికి సమాచారం అందించారు. ఎస్ఐ వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి సమస్యకు పరిష్కారమార్గం ఉందని, క్షణికావేశాలకు లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

అది గురునానక్ భక్తులకు అమూల్యమైన బహుమతి: సిద్ధూ

చండీగఢ్, నవంబర్ 16: రేపు కర్తార్‌పూర్ కారిడార్‌ను పునఃప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత మాజీ క్రికెటర్, పంజాబ్ పీసీసీ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ స్వాగతించారు. కారిడార్ పునఃప్రారంభం గురునానక్ దేవ్ భక్తులకు అమూల్యమైన బహుమానం అని ఆయన చెప్పారు. కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర సర్కారు గత మార్చి 16 నుంచి కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌ను మూసివేయించింది.

ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గిపోవడంతో నవంబర్ 17 నుంచి పునఃప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. కాగా, కర్తార్‌పూర్ కారిడార్‌ను పునఃప్రారంభించాలని ఇటీవల పంజాబ్ సర్కారు నుంచి, ఆ రాష్ట్రంలోని వివిధ పార్టీలు, సంఘాల నుంచి కేంద్రానికి అభ్యర్థనలు వెల్లాయి. పంజాబ్ సీఎం చరణ్‌జీత్‌సింగ్ చన్నీ స్వయంగా ప్రధాని మోదీని, హోంమంత్రి అమిత్ షాను కలిసి కూడా విజ్ఞప్తి చేశారు.

ఆహార, శక్తి వ్యర్థాలు అనర్థదాయకం..!

(ఐరాస సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్-2030లోని 'ఉత్పత్తి, వినియోగాల్లో బాధ్యత' అనబడే లక్ష్య నివేదిక-2021 ఆధారంగా)

2015లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న ఏకగ్రీవ తీర్మానం ప్రకారం '2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా సానుకూల సుస్థిరాభివృద్ధి మార్పులు' చేపట్టాలనే సదుద్దేశంతో 17 ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030లను నిర్ణయించారు. ఈ 17 లక్ష్యాలను '2030 ఎజెండా' అని కూడా పిలుస్తాం. పేదరికం, ఆకలి చావులు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ మార్పులు, లింగ సమానత్వం - మహిళా సాధికారత, సురక్షిత నీరు, పారిశుధ్యం, శక్తి వనరులు, పట్టణీకరణ, భూతాపం, పారిశ్రామికీకరణ, ఆవిష్కరణలు, మౌళిక సదుపాయాలు, సామాజిక న్యాయం లాంటి ప్రధాన అంశాలను తీసుకొని 2030 నాటికి ప్రగతి సాధించాలని లక్ష్యంగా తీసుకున్నారు. సామాజిక న్యాయం, అసమానతలు, పేదరికం, లింగ భేదం, ఆకలి చావులు, నిరుద్యోగం లాంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. గత దశాబ్దకాలంగా విద్యారంగంలో ప్రపంచమానవాళి ఎంతో ముందడుగు వేసింది. కరోనా కల్లోలంతో ఎజెండా-2030 లక్ష్యాల సాధన మరో ప్రశ్నగానే మిగిలిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 12వ అంశంగా 'ఆహార, శక్తి ఉత్పత్తి మరియు వినియోగాల్లో బాధ్యతలు' (రెస్పాన్సిబుల్ కన్‌జమ్షన్ అండ్ ప్రొడక్షన్)'ను ముఖ్యమైనదిగా తీసుకోబడింది.

వ్యర్థాలు - పర్యావరణం:

ప్రపంచ జనాభా విస్ఫోటనంతో పాటుగా అనాలోచిత సహజ వనరుల వినియోగం కారణంగా వాతావరణ ప్రతికూల మార్పులు, ప్రకృతి ఆరోగ్య విధ్వంసం, కాలుష్య స్థాయి పెరగడంతో భూగ్రహం తీవ్ర ప్రభావాలకు లోనవుతున్నది. ఆహార ఉత్పత్తులకు వినియోగానికి మధ్య అంతరంతో దాదాపు 14 శాతం ఆహార పదార్థాలు వ్యర్థం కావడం అతి తీవ్రమైన సమస్యగా వెంటాడుతున్నది. విశ్వవ్యాప్తంగా నిమిషానికి ఒక మిలియన్ వాటర్/కూల్ డ్రింక్ బాటిళ్లు వాడబడుతుండగా, ప్రతి ఏట 5 ట్రిలియన్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు పర్యావరణంలో విసిరి వేయబడుతున్నాయి. 2000-17ల మధ్య కాలంలో దాదాపు 70 శాతం వ్యర్థాలు పెరగడం విచారకరం. ఆర్థికాభివృద్ధికి, పర్యావరణ విచ్ఛిన్నానికి మధ్య విడదీయరాని సంబంధంతో కాలుష్యం, జీవ వైవిధ్యం పెరుగుతోంది. కార్బన్ ఉద్గారాలు, సుస్థిర జీవనశైలి, ఆలోచిత వనరుల వినియోగాలతో వాతావరణ ఆరోగ్యం కుదుట పడుతుంది. పారిశ్రామిక, హరిత విప్లవాల నేపథ్యంలో మానవ తలసరి గృహ వస్తు వినియోగ సామర్థ్యం 40 శాతం పెరగడం అభివృద్ధికి కొలమానమే అయినప్పటికీ, కాలుష్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉండడం గమనించబడింది.

ఆహార పదార్థాల వ్యర్థాలు:

దిగుబడి అయిన ఆహార పదార్థాల్లో 33 శాతం, అనగా 1.3 బిలియన్ టన్నులు పలు దశల్లో వ్యర్థం అవుతున్నాయి. ఆహార, శక్తి ఉత్పత్తులను పరిణతితో వినియోగించినపుడు మాత్రమే సుస్థిరాభివృద్ధి లక్ష్యం నెరవేరుతుందని ఐరాస సూచిస్తున్నది. వ్యర్థాలు పెరుగుట ద్వారా దాని దుష్ప్రభావం వాతావరణ మార్పులు, కాలుష్యం మరియు జీవ వైవిధ్యంపై పడుటతో జీవకోటి మనుగడ ప్రశ్నార్థకం కానుంది. 2020లో 83 దేశాలు 700లకు పైగా పాలసీలను అమలుపరుస్తూ 10-ఏండ్లలో ఉత్పత్తి, వినియోగాల మధ్య సమతుల్యత సాధనకు కృషి చేస్తున్నారు. ఆహార పదార్థాల ఉత్పత్తి దశ నుంచి రిటేయిల్ వాడకం వరకు వ్యర్థాలను నిరోధించాలి. ఆహార కొరతతో ఆకలి చావులు జరుగుతున్న నేపథ్యంలో ఆహార పదార్థాల్ని వ్యర్థం చేయడం నేర సమానమని ప్రచారం చేయాలి.

ఈ-వ్యర్థాలు :

2019 వివరాల ప్రకారం ప్రతి ఏట 53.6 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వెలువడుతూ, తలసరి 7.3 కేజీల ఈ-వేస్ట్ వాతావరణంలోకి విడుదల చేయబడుతూ, విష రసాయనాలతో నేల, నీటిని కలుషితం చేస్తున్నాయి. ప్లాటినమ్, గోల్డ్, కోబాల్ట్, విరళ మృతిక లోహాలు ఈ-వేస్ట్ రూపంలో ప్రమాదకరంగా మారుతున్నాయి. 2030 నాటికి ఏడాదికి తలసరి ఈ-వ్యర్థాల పరిమాణం 9 కేజీలకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ-వ్యర్థాల్లో 20 శాతం మాత్రమే రీసైక్లింగ్ చేసే అవకాశం ఉండడం గమనార్హం. ఈ-వ్యర్థాలు 38 శాతం పెరుగుతుండడం భయాన్ని కలుగజేస్తున్నది. ఆహార పదార్థాలు, శక్తి, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, శిలాజ ఇంధనాల ఉత్పత్తి, వినియోగాల మధ్య వ్యత్యాసాలను తగ్గిస్తూ ముందడుగు వేయాల్సి ఉంటుంది.

శిలాజ ఇంధన వినియోగం:

బొగ్గు, చమురు, సహజ వాయువులు శిలాజ ఇంధనాలుగా వినియోగపడుతూ పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం అవుతున్నాయి. శిలాజ ఇంధనాల దిగుమతులతో దేశం సబ్సిడీల రూపంలో ఆర్థిక వనరులను కోల్పోవడం జరుగుతోంది. శిలాజ ఇంధనాల వాడకంతో ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు, గాలి కాలుష్యం, చమురు లీకేజీలతో సముద్రజలాల కాలుష్యం మానవాళి/ జీవకోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తున్నది. సాంప్రదాయ, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాలను తగ్గిస్తూ, సాంప్రదాయేతర, తరగని, పునరుత్పాదక, పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైంది.

పునరుత్పాదక శక్తి వినియోగం:

గత కొన్ని ఏండ్లుగా సాంప్రదాయేతర, తరగని, పునరుత్పాదక ఇంధనాల వినియోగం అధిక రెట్లు పెరగడం హర్షదాయకం. సౌర, పవన, అలల శక్తి ఉత్పత్తులు, వినియోగం పెంచాల్సిన అగత్యం ఏర్పడింది. 2010 నుంచి 2019 వరకు ఏడాదికి సౌరశక్తి 72 శాతం, పవన శక్తి 22 శాతం పెరగడం గమనించారు. 2020 కోవిడ్-19 విపత్తు సమయంలో కూడా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి అధికం కావడం సంతోషదాయకం. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చితే అభివృద్ధి చెందిన దేశాల్లో పునరుత్పాదక శక్తి 4 రెట్లు అధికంగా ఉత్పత్తి, వాడకాలను గమనించారు. అయినప్పటికీ తరగని ఇంధనాల వినియోగం, ఉత్పత్తి మరింత వేగం పుంజుకోవలసి ఉంది. శక్తి ఉత్పత్తి, వినియోగానికి మధ్య వ్యత్యాసం పెరుగుట హానికరం. శక్తి ఉత్పత్తి అనంతరం నిల్వ చేయడం, రవాణ, పంపిణీ వ్యవస్థల్లో అధిక శాతం వ్యర్థం కావడాన్ని అరికట్టాలి. శక్తిని ఆదా చేస్తే ఉత్పత్తి చేసినట్లే అని ప్రజలకు అవగాహన కల్పించాలి.

జల కాలుష్యం:

ప్రస్తుత మానవాళి జీవనశైలిని కొనసాగించడానికి 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6 బిలియన్లకు చేరనున్నందున భూగ్రహం లాంటివి మరో 3 గ్రహాలు కావలసి ఉంటుంది. నీటి కాలుష్యంతో పాటు సురక్షిత నీటి వ్యర్థాల పట్ల కఠినంగా వ్యవహరించాలి. నీటి కాలుష్యం క్రమంగా పెరుగుతూ, నీటి నాణ్యతను ప్రమాదకర స్థాయికి చేర్చుతున్నది. భూగ్రహంపై ఉన్న 3 శాతం ఫ్రెష్ వాటర్‌లో 2.5 శాతం మంచుగా గడ్డకట్టి ఉండగా, 0.5 శాతం మాత్రమే మానవ వినియోగానికి అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 1-2 బిలియన్ల ప్రజలు నీటి కొరతను అనుభవిస్తున్నారు. నీటి వినియోగం ఏడాదికి ఒక శాతం పెరుగుతున్నది. వ్యవసాయానికి 69 శాతం, పరిశ్రమలకు 19 శాతం, గృహ అవసరాలకు 12 శాతం నీరు వినియోగించబడుతున్నది. దాదాపు 29 శాతం ప్రజలు సురక్షిత నీటికి దూరంగా బతుకుతున్నారు.

వ్యర్థాలను తగ్గించడం, వస్తు కొనుగోలు పట్ల సదాలోచనలు చేయడం, వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం, రీసైక్లింగ్, రీయూజ్, రీడ్యూజ్ పాలసీలను పద్ధతి ప్రకారం అమలు చేయాలి. ఆహార పదార్థాల వ్యర్థాలను అరికట్టడం, శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటి వ్యర్థాలను నిరోధించడం, కాలుష్యాన్ని అదుపు చేయడం, శక్తి వ్యర్థాలను అదుపు చేయడం లాంటి పటిష్ట చర్యలు తీసుకున్నపుడే మానవాళి ఆరోగ్యకర మనుగడ సుసాధ్యం అవుతుందని గమనించాలి. రైతు చేతుల్లో ఉత్పత్తి అయిన ఆహార పదార్థాల రవాణా, నిల్వ, ప్రాసెస్, రిటైల్ అమ్మకాలు, గృహ వినియోగ దశల్లో నెలకొన్న వ్యర్థాలను ప్రతి ఒక్కరు పట్టుదలతో అదుపు చేయాలి. 250 ప్రపంచ పెద్ద కంపెనీలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 93 శాతం వ్యర్థాలను అదుపు చేసేలా సుస్థిరాభివృద్ధి దిశగా పని చేస్తుండటం హర్షదాయకం. ఏ వస్తువునైన వ్యర్థం చేయుట నేర సమానమని అందరం నమ్ముతూ, ప్రతి అడుగు సుస్థిరాభివృద్ధి వైపు వేద్దాం. భూమి నివాసయోగ్యతను కాపాడుదాం.

- డా|| బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నవంబరు 17న అఖిలభారత ప్రిసైడింగ్ అధికారుల 82వ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 16: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 నవంబరు 17వ తేదీన ఉదయం 10 గంటలకు అఖిలభారత ప్రిసైడింగ్ అధికారుల 82వ సమావేశం ప్రారంభ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా ప్రసంగిస్తారు.

భారతదేశంలోని చట్టసభల అత్యున్నత సంస్థ అయిన అఖిలభారత ప్రిసైడింగ్ అధికారుల మహాసభ (ఏఐపీవోసీ) 2021లో శతాబ్ది వేడుకలు నిర్వహించుకుంటోంది. 'ఏఐపీవోసీ' శతాబ్ది సంవత్సరం నేపథ్యంలో అఖిలభారత ప్రిసైడింగ్ అధికారుల మహాసభ 82వ సమావేశం 2021 నవంబరు 17-18 తేదీలలో సిమ్లాలో నిర్వహించబడుతుంది. కాగా, ఈ మహాసభ తొలి సమావేశం కూడా 1921లో సిమ్లాలోనే నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కూడా హాజరవుతున్నారు.

ఐఐటిఎఫ్‌లో ఎన్ఎస్ఐసి పెవిలియన్‌ను ప్రారంభించిన ఎంఎస్ఎంఇ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16: ప్రగతి మైదాన్‌లో నిర్వహిస్తున్న 40వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (40 ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్)లో ఎన్ఎస్ఐసి పెవిలియన్‌ను సోమవారం కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రి నారాయణ్ రాణె, సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఎంఎస్ఎంఇ కార్యదర్శి బిబి స్వైన్, ఎన్ఎస్ఐసి సిఎండి అల్కా నంగియా అరోరా సమక్షంలో ప్రారంభించారు.

దేశం నలుమూలల నుంచి 121కి పైగా రాజస్థాన్, కర్నాటక, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, యుపి, పశ్చిమ బెంగాల్, తెలంగాణ తదితర ప్రాంతాలకు చెందిన ఎన్ఎస్ఐసి పెవిలియన్లలో

పాల్గొంటున్నాయి. హస్తకళలు, జౌళి, ఆహార ఉత్పత్తులు, లెదర్, ఆభరణాలు ఉరత్నాలు, ఫర్నిషింగ్, ఎంబ్రాయిడరీ ఉ లేసులు, కాగితపు ఉత్పత్తులు, మూలికలు ఉ ఆయుర్వేద/ యఉనాని, ఇన్‌లే పెయింటింగ్స్, హెయిర్ ప్రాడక్ట్స్ తదితరాలు ప్రదర్శనలో ఉన్నాయి.

ఆయుర్వేద ఆధారిత నూతన ఆహార ఉత్పత్తుల కోసం ట్రేడ్ ఫెయిర్

న్యూఢిల్లీ, నవంబర్ 16:ఈ సంవత్సరం ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్లో హాల్నంబర్ 10లోని ఆయుశ్ మంత్రిత్వశాఖ యొక్క స్టాల్ ప్రధాన ఆకర్షణగా నిలువబోతోంది. మధుమేహం, స్థూలకాయం, దీర్ఘకాలిక నొప్పులు మరియు రక్తహీనతతో ఇబ్బంది రోగులకు అవసరమైన ఆహార మద్దతును అందించడానికి వండటానికి సిద్ధంగా ఉన్న(రెడీ టు కుక్) న్యూట్రాస్యూటికల్ ఆధారిత వస్తువులతో కూడిన సెట్టు స్టాల్లో అందుబాటులో ఉంచబోతున్నారు.

న్యూట్రాస్యూటికల్స్ ఎక్కువగా ఆహార వనరుల నుండి తీసుకోబడిన ఉత్పత్తులు. వాటిలో కనిపించే ప్రాథమిక పోషక విలువలతో పాటు అదనపు ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. పౌడర్ రూపంలో ప్యాక్ చేయబడిన ఈ వంటకాలను.. సంస్థ యొక్క ప్రతిపాదిత ఫుడ్ స్టార్టప్ అయిన మహాభైషజ్య అధ్వర్యంలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఏఐఐఏ) పరిశోధనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఏఐఐఏ అనేది ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఒక పరిశోధనా సంస్థ.

"ఔషధాలతో పాటు మనం ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. మన ప్రాచీన గ్రంథాలలో కూడా అలాంటి వంటకాలు ఉన్నాయి" అని ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ రెడీ టు కుక్ సెట్లో క్యాండీ, ఎపిటైజర్, పిండి, లడ్డు తదితర వస్తువులున్నాయి. వంటను తయారుచేసుకునే విధానంతోపాటు ఆ ఆహార పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్యాకెట్పై ముద్రించారు. ఆయుర్వేద ఆహార నిపుణుల సూచనల మేరకు తయారుచేసిన కొత్త వటకాలతోపాటు పోషకాలు కలిగి ఉన్న రుచికరమైన ఆహార పదార్థాలతోపాటు ఆయుష్ హెల్త్ ప్రాక్టిషనర్స్, యోగా శిక్షకులు ఈ స్టాల్లో అందుబాటులో ఉంటారు. అంతేకాకుండా భారతీయ సంప్రదాయ ఔషధ వ్యవస్థల ఆధారంగా రూపొందించిన ఆసక్తికరమైన ప్రశ్నలకు సరైన సమాధానమిచ్చిన యువతకు ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడం ఆయుష్ మంత్రిత్వశాఖ స్టాల్ అదనపు ఆకర్షణలు. హల్వా ఫీవార్, ఆమ్లా మురబ్బా, గుల్కంద్ మరియు యునాని హెర్బల్ టీ వంటి వివిధ ఆయుష్ ఆహారపదార్థాల రుచిని కూడా సందర్శకులు ఆస్వాధించవచ్చు. వాణిజ్యం మరియు పెట్టుబడిని ప్రోత్సహించడానికి మరియు తయారీదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు ఓ ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయడానికి ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఒక మెగా ఈవెంటే ఈ ట్రేడ్ ఫెయిర్. ఈ ఈవెంట్ యొక్క మొదటి ఐదు రోజులు.. అంటే నవంబర్ 14 నుండి 18 వరకు, వ్యాపారులు మరియు పెట్టుబడిదారుల కోసం కేటాయించగా.. నవంబర్ 19 న సాధారణ ప్రజల కోసం ట్రేడ్ ఫెయిర్ తెరవబడుతుంది. భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75వ సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకొని 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మరింత ప్రచారం కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఐఐటీఎఫ్-2021కు.. ఈ సంవత్సరం 'ఆత్మనిర్భర్ భారత్' ఇతివృత్తంగా నిర్ణయించారు. మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హోమియోపతి, ఆయుర్వేదం, సిద్ధ, యునాని, యోగా మరియు నేచురోపతి వంటి వివిధ ఆయుష్ శాఖల కింద ఆహార ఉత్పత్తులు మరియు మందుల గురించి ప్రచారం చేయడానికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. ఆయా శాఖల ఆరోగ్య శిక్షకులు ఉచిత ఓపీడీ కన్సల్టేషన్‌ను కూడా అందిస్తారు.

40వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో కస్టమ్స్, జీఎస్టీ పెవిలియన్ ను ప్రారంభించిన సిబిఐసి చైర్మన్

న్యూఢిల్లీ, నవంబర్ 16:న్యూ ఢిల్లీ ప్రగతి మైదాన్ లో హాల్ నెంబర్ 12లో కస్టమ్స్, జీఎస్టీ పెవిలియన్ ను సిబిఐసి చైర్మన్ శ్రీ ఎం. అజిత్ కుమార్ ఈరోజు ప్రారంభించారు. 40 వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో కస్టమ్స్, జీఎస్టీ పెవిలియన్ ను సిబిఐసి ఏర్పాటు చేసింది. కస్టమ్స్, జీఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించి, పాటించవలసిన నిబంధనలను వివరించి, శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేయడానికి 2012 నుంచి అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనల్లో సిబిఐసి పెవిలియన్ ను ఏర్పాటు చేస్తోంది.

ఆత్మ నిర్భర్ భారత్ సాధన కోసం సాగుతున్న ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇస్తూ శాఖ కార్యక్రమాలను రూపొందించి పెవిలియన్ లో ప్రదర్శనలను నిర్వహించడం జరుగుతుంది. ' మేక్ ఇన్ ఇండియా ' కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న ఉత్పత్తి తో ముడి పెట్టిన ప్రోత్సాహకాల పథకం, గిడ్డంగుల రంగంలో ఉత్పత్తి లాంటి కార్యక్రమాలకు ఇస్తున్న ప్రోత్సాహం, రాయితీ రేట్లపై వస్తువులను దిగుమతి చేసుకోవడానికి అమలు చేస్తున్న నిబంధనలు లాంటి అంశాలపై కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కస్టమ్స్, జీఎస్టీ రంగాలలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఈ కామర్స్, కస్టమ్స్ లో ప్రవేశ పెట్టిన సులభతర విధానాలు లాంటి అంశాలపై ప్రదర్శనలను ఏర్పాటు చేసి సమావేశాలను నిర్వహించడానికి సిబిఐసి ప్రణాళిక రూపొందించింది. ఇన్వెస్ట్ ఇండియా, సీఐఐ, ఈఐసిఐ, ఎఫ్ఐఈఓ లాంటి పారిశ్రామిక సంస్థలు కార్యక్రమాల నిర్వహణలో సిబిఐసికి సహకరిస్తున్నాయి.

పెవిలియన్ లో జీఎస్టీ, కస్టమ్స్, జీఎస్టీఎన్, ఏఈఓ పథకం పై వివరాలను అందించడానికి ఆరు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో పన్ను చెల్లింపుదారులు, సందర్శకుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను చూపడానికి సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటారు. క్విజ్ పోటీలు, నాటికలు, చర్చలను నిర్వహించి పన్నుల విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. శాఖలో పనిచేస్తూ జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందిన క్రీడాకారులను కలుసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ కస్టమ్స్, జీఎస్టీ పెవిలియన్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

శవపరీక్షల ప్రక్రియ కోసం కొత్త ప్రోటోకాల్‌ను నోటిఫై చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 16:వివిధ వర్గాల ప్రజల నుండి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు అందిన సూచనలకు ప్రతిస్పందనగా శవపరీక్ష విధి విధానాల్లో మార్పులు చేశారు. జీవన సౌలభ్యాన్ని ప్రోత్సహించాలనే ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా, పోస్ట్‌మార్టంలో మార్పులు జరిగాయి. సూర్యాస్తమయం తర్వాత శవపరీక్ష నిర్వహించవచ్చు. ఈ రోజు నుండి అమలు చేయడానికి కొత్త ప్రోటోకాల్‌లు అమలులోకి వస్తాయి. మరణించిన వారి స్నేహితులు మరియు బంధువులే కాకుండా, ఈ కొత్త విధానం అవయవ దానం మరియు మార్పిడిని ప్రోత్సహిస్తుంది, ఎందుకంటే ప్రక్రియ తర్వాత నిర్ణీత సమయంలో అవయవాలను సేకరించవచ్చు.

ఈ విషయంలో మంత్రిత్వ శాఖకు అందిన వినతి పత్రాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, కేంద్ర ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని సాంకేతిక కమిటీ పరిశీలించింది.

ఇప్పటికే కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లు రాత్రిపూట పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నట్టు నిర్ధారించారు.

సాంకేతికతలో వేగవంతమైన అభివృద్ధి దృష్ట్యా, ముఖ్యంగా పోస్ట్‌మార్టం కోసం అవసరమైన వెలుతురు మరియు మౌలిక సదుపాయాల లభ్యత, ఆసుపత్రులలో రాత్రిపూట పోస్ట్‌మార్టం చేయడం ఇప్పుడు సాధ్యమైంది. అవయవ పోస్ట్‌మార్టం ప్రాధాన్యతపై చేపట్టాలని ప్రోటోకాల్ నిర్దేశిస్తుంది మరియు క్రమం తప్పకుండా అటువంటి పోస్ట్‌మార్టం మౌలిక సదుపాయాలు ఉన్న ఆసుపత్రులలో సూర్యాస్తమయం తర్వాత కూడా నిర్వహిస్తారు.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలైన వాటి ఫిట్‌నెస్ మరియు సమర్థత, సాక్ష్యపు గుర్తులు తగ్గించడం లేదని ఆసుపత్రి-ఇన్‌ఛార్జ్ స్పష్టమైన అంచనా వేయాలి.

రాత్రిపూట నిర్వహించే అన్ని శవపరీక్షల వీడియో రికార్డింగ్ చేసేలా చూడాలి. భవిష్యత్ లో ఏదైనా అనుమానాలు వచ్చినా, న్యాయపరమైన అవసరాల కోసం ఈ వివరాలను భద్రపరచాల్సి ఉంటుంది.

హత్య, ఆత్మహత్య, అత్యాచారం, కుళ్లిపోయిన మృతదేహాలు, అనుమానాస్పదమైన ఫౌల్ ప్లే వంటి కేటగిరీల కింద రాత్రి సమయంలో శాంతిభద్రతల పరిస్థితి ఉంటే తప్ప పోస్ట్‌మార్టం చేపట్టాల్సిన అవసరం లేదు. అన్ని సంబంధిత మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్‌మెంట్లు మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రోటోకాల్ మార్పును నోటిఫై చేశారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'టెక్ నీవ్ఏ75'ను ప్రారంభించిన కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 16:కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఎర్త్ సైన్సెస్; ఎంఒఎస్ పిఎంఒ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ''టెక్ నీవ్ఏ75''ని ప్రారంభించారు. జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా గిరిజన వర్గాలతో పాటు విజయవంతమైన స్టార్టప్‌లతో సంభాషించారు.

నవంబర్ 15వ తేదీన భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని 'జనజాతీయ గౌరవ్ దివస్'గా జరుపుకోవాలన్న ప్రధానమంత్రి చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వం 30 సైన్స్ టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ (ఎస్‌టిఐ) హబ్‌లను ఏర్పాటు చేయనుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గిరిజన వర్గాలలో శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు వారి సామాజిక-ఆర్థిక అభివృద్ధికి 2022 చివరి నాటికి షెడ్యూల్డ్ తెగల (ఎస్‌టిలు) కోసం ఇవి ఏర్పాటు కానున్నాయి. ఎస్సీ/ఎస్టీల కోసం 75 ప్రతిపాదిత ఎస్‌టిఐ హబ్‌లలో 20 ఇప్పటికే సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ద్వారా స్థాపించబడిందని, వ్యవసాయం, వ్యవసాయేతర మరియు ఇతర అనుబంధ జీవనోపాధి రంగాల్లో వివిధ జోక్యాల ద్వారా 20,000 మందికి నేరుగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ)లో భారతదేశం యొక్క పెరుగుతున్న పథాన్ని కూడా డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. మరియు కొవిడ్-19 ప్రభావాలు ఉన్నప్పటికీ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి) విభాగంపై పెట్టిన వ్యయం కారణంగా గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో దేశం స్థానం 46కి మెరుగుపడిందని తెలిపారు. ఆవిష్కరణలు, శాస్త్రీయ పెట్టుబడులలో పెరుగుతున్న ఇన్నోవేటివ్ ఎకానమీలలో భారతదేశం యొక్క స్థానాన్ని సుస్థిరం చేసిందని మంత్రి తెలిపారు.

2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారతదేశం గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ) లో స్థానం మెరుగుపర్చుకుంటోందని మంత్రి తెలిపారు. 2015 లో 81వ స్థానంలో ఉండగా 2021 లో అది 46వ ర్యాంకింగ్‌కు మెరుగుపడింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ ఉ టెక్నాలజీ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భారతదేశం యొక్క గ్లోబల్ ర్యాంకింగ్‌ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ "టెక్ నీవ్ ఏ 75" అనేది సమానమైన సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సృష్టించడానికి కమ్యూనిటీని సాధికారపరచడంలో సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ (ఎస్‌టిఐ) యొక్క ప్రభావాన్ని హైలైట్ చేస్తూ ఒక సంవత్సరం పాటు జరుపుకునే వేడుక అని చెప్పారు. 75 గంటల కార్యక్రమంలో లబ్దిదారుల అనుభవాన్ని పంచుకోవడం, కమ్యూనిటీ మార్పు నాయకులు, సామాజిక మార్పు చేసేవారి సమ్మేళనం మరియు వివిధ వాటాదారుల రౌండ్ టేబుల్ చర్చలు ఉన్నాయి, అలాగే ఆత్మ నిర్భర్ భారత్ వైపు భారతదేశం యొక్క పురోగతిపై 75 ప్రభావవంతమైన కథనాలను సంకలనం చేయబడ్డాయి.

మంత్రి మాట్లాడుతూ, "టెక్ నీవ్ఏ75" అనేది ల్యాబ్ పరిశోధన మరియు సాంప్రదాయ, స్థానిక మరియు స్వదేశీ పరిజ్ఞానంతో సినర్జీలను నిర్మించే అవకాశాలకు దారితీస్తుందని ఇది స్థితిస్థాపక సమాజాలను నిర్మించడంలో దోహదపడే కొత్త శాస్త్రీయ పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. దేశం అంతటా మెరుగైన జీవనోపాధి ఫలితాల కోసం ఎస్‌టిఐని స్వీకరించడానికి సమాజంలో వేయబడిన బలమైన పునాదిని ప్రదర్శించడానికి సైన్స్ ఉ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ యొక్క సరైన మరియు సమయానుకూల చొరవ అని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి పిలుపునిచ్చిన న్యూ ఇండియా నినాదం 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్' గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావిస్తూ పేదవారి జీవితాన్ని మార్చడంలో మరియు సరసమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. గత ఏడేళ్లలో స్పీడ్, స్కేల్ మరియు స్పెక్ట్రమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టిందని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదంలో సుశాంత్ కుటుంబానికి చెందిన..ఆరుగురు మృతి..నలుగురికి గాయాలు..

ముంబయి, నవంబర్ 16:రోడ్డు ప్రమాదంలో బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ కుటుంబసభ్యులు మరణించారు..వివరాల్లోకి వెళ్తే..హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి ఓం ప్రకాశ్ సింగ్? సుశాంత్ సింగ్ కు బంధువు అవుతారు. అయితే ఓం ప్రకాశ్ సింగ్ సోదరి మృతి చెందగా, బీహార్ లోని లఖిసరాయ్ లో ఆమె అంత్యక్రియలకు సుశాంత్ కుటుంబానికి చెందినవారు కూడా హాజరయ్యారు. వారు పాట్నా తిరిగివస్తుండగా లఖిసరాయ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వారు ప్రయాణిస్తున్న సుమో వాహనం ఓ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సుశాంత్ బావ, మేనల్లుడు, ఇతర బంధువులు ఉన్నారు. ఘటన జరిగిన సమయంలో సుమో వాహనంలో 10 మంది ఉన్నారు. ఆరుగురు మరణించగా, నలుగురికి గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు, రేపు తిరుమల నకడ దారులు క్లోజ్

తిరుమల, నవంబర్ 16: నేడు, రేపు (బుధ, గురు) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తిరుమలకు వెళ్లే నడక దారులను క్లోజ్ చేస్తున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఈ రెండు రోజులు తిరుమలకు వచ్చే రెండు నడక దారులు (అలిపిరి, శ్రీవారి మెట్టు) తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు టీటీడీ అధికారులు తెలిపారు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయం గమనించి ఘాట్ రోడ్ లో మాత్రమే రావాలని సూచించారు.

క్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (UNWTO) ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా పోచంపల్లి ఎంపిక

న్యూఢిల్లీ, నవంబర్ 16:"ఆత్మ నిర్భర్ భారత్లో భాగంగా ప్రధాన మంత్రి వోకల్ 4 లోకల్ నినాదం తో పోచంపల్లి నేత శైలులు మరియు నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి"- శ్రీ జి. కిషన్ రెడ్డి"పోచంపల్లి గ్రామానికి ఈ అవార్డు రావడం పట్ల ప్రత్యేకించి పోచంపల్లి ప్రజల తరపున, తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను-శ్రీ జి. కిషన్ రెడ్డిస్పెయిన్ లోని మాడ్రిడ్ లో 2021 డిసెంబర్ 2న జరిగే యుఎన్ డబ్ల్యుటివో జనరల్ అసెంబ్లీ 24వ సెషన్ సందర్భంగా ఈ అవార్డు ఇవ్వబడుతుంది."పోచంపల్లి మరియు ఇతర గ్రామాల గురించి పోటీలో నమోదు చేసి సమర్థవంతంగా వివరాలు సమర్పించినందుకు మంత్రిత్వ శాఖ అధికారులకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను ": శ్రీ జి కిషన్ రెడ్డితెలంగాణ రాష్ట్రంలోని పోచంపల్లి గ్రామాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (జఔమియో) ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా ఎంపిక చేసింది. 2021 డిసెంబర్ 2వ తేదీన స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో జరిగే జఔమియో జనరల్ అసెంబ్లీ 24వ సెషన్ సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఇవ్వబడుతుంది.

ఐఐటిఎఫ్‌లో ఎన్ఎస్ఐసి పెవిలియన్‌ను ప్రారంభించిన ఎంఎస్ఎంఇ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16: ప్రగతి మైదాన్‌లో నిర్వహిస్తున్న 40వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (40 ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్)లో ఎన్ఎస్ఐసి పెవిలియన్‌ను సోమవారం కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రి నారాయణ్ రాణె, సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఎంఎస్ఎంఇ కార్యదర్శి బిబి స్వైన్, ఎన్ఎస్ఐసి సిఎండి అల్కా నంగియా అరోరా సమక్షంలో ప్రారంభించారు.

దేశం నలుమూలల నుంచి 121కి పైగా రాజాస్థాన్, కర్నాటక, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, యుపి, పశ్చిమ బెంగాల్, తెలంగాణ తదితర ప్రాంతాలకు చెందిన ఎన్ఎస్ఐసి పెవిలియన్లలో పాల్గొంటున్నాయి. హస్తకళలు, జౌళి, ఆహార ఉత్పత్తులు, లెదర్, ఆభరణాలు ఉరత్నాలు, ఫర్నిషింగ్, ఎంబ్రాయిడరీ ఉ లేసులు, కాగితపు ఉత్పత్తులు, మూలికలు ఉ ఐ.ఐ.టి.ఎఫ్. లో "ఖాదీ ఇండియా పెవిలియన్" ను ప్రారంభించిన – ఎం.ఎస్.ఎం.ఈ. శాఖ మంత్రి

భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన–2021 లో ఏర్పాటు చేసిన "ఖాదీ ఇండియా పెవిలియన్" భారతదేశ బహుళ-వర్ణ జాతి, సాంస్కృతిక వైవిధ్యం, రంగురంగుల అల్లికలు, సాంప్రదాయ హస్తకళలకు కేంద్రంగా నిలిచింది. "ఆత్మ నిర్భర్ భారత్" ఇతివృత్తం తో ఏర్పాటైన ఖాదీ ఇండియా పెవిలియన్ ను ఏ.ఎస్.ఎం.ఈ. శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ; కె.వి.ఐ.సి. ఛైర్మన్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా; ఏ.ఎస్.ఎం.ఈ. శాఖ కార్యదర్శి శ్రీ బి.బి. స్వైన్ ల సమక్షంలో, ఎం.ఎస్.ఎం.ఈ. శాఖ మంత్రి శ్రీ నారాయణ్ రాణే ప్రారంభించారు.

ఖాదీ ఇండియా పెవిలియన్ లో 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఖాదీ కళాకారులు, ఖాదీ సంస్థలు ఏర్పాటు చేసిన 50 స్టాల్స్ ఉన్నాయి. ఇందులో చేతితో తయారు చేసిన అత్యుత్తమ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. మొత్తం స్టాల్స్ లో 18 (36 శాతం) మహిళలకు కేటాయించి, కె.వి.ఐ.సి., మహిళా కళాకారులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. వీటిలో 10 స్టాల్స్ ను ఢిల్లీ లోని కళాకారులు ఏర్పాటు చేయగా, మహారాష్ట్ర, జమ్మూ–కశ్మీర్, కర్ణాటక ప్రాంతాలకు చెందిన కళాకారులు ఐదేసి స్టాల్స్ చొప్పున ఏర్పాటు చేశారు.

ప్రగతి మైదాన్ లోని హాల్ నెంబరు 7–డి. వద్ద ఖాదీ థీమ్ పెవిలియన్ లో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సెల్ఫీ పాయింట్, ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఖాదీకి చెందిన ప్రధాన అంశాలైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, యువత భాగస్వామ్యం, ప్రపంచవ్యాప్త విస్తరణను "ఆత్మనిర్భర్ భారత్" యొక్క ఐదు స్తంభాలుగా, థీమ్ పెవిలియన్ వర్ణిస్తుంది.

కె.వి.ఐ.సి. చేపట్టిన ఉపాధి కల్పనా కార్యక్రమాలను శ్రీ రాణే ప్రశంసించారు. దేశవ్యాప్తంగా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతోపాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా, కె.వి.ఐ.సి., అద్భుతమైన పని చేస్తోందని అన్నారు.

కె.వి.ఐ.సి. ఛైర్మన్ శ్రీ సక్సేనా మాట్లాడుతూ, ఖాదీ ఇండియా పెవిలియన్ లో ప్రదర్శిస్తున్న ఖాదీ ఉత్పత్తులు స్వదేశీ ని సూచిస్తున్నాయని, ముఖ్యంగా, కోవిడ్ అనంతర పరిస్థితుల్లో, భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని, పేర్కొన్నారు. స్వదేశీ కి, ఖాదీ అతిపెద్ద చిహ్నం అని ఆయన అన్నారు. ఐ.ఐ.టి.ఎఫ్. లో ప్రదర్శిస్తున్న అనేక రకాల ఖాదీ, గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తులు భారత దేశీయ ఉత్పాదక రంగం తో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టత ను సూచిస్తున్నాయి.

"ఖాదీ ఇండియా పెవిలియన్" లో పష్మినా ఊలు నేయడం, కుండల తయారీ, తేనెటీగల పెంపకం, చేతితో తయారు చేసిన కాగితం తయారీ, పాదరక్షల తయారీ మొదలైన విధానాలు ప్రత్యక్షంగా ప్రదర్శించడం ద్వారా, యువతకు స్వయం ఉపాధి కార్యకలాపాలు చేపట్టేలా, "ఖాదీ ఇండియా పెవిలియన్" లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం (పి.ఎం.ఈ.ఈ.జి.పి) కింద తయారీ / సేవా యూనిట్లను ఏర్పాటు చేయడంపై, వర్ధమాన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సౌకర్యాల కల్పనా కేంద్రం మార్గనిర్దేశం చేస్తుంది.

పశ్చిమ బెంగాల్ కు చెందిన మస్లిన్, జమ్మూ–కశ్మీర్ కు చెందిన పష్మీనా, గుజరాత్ లోని పటోలా సిల్క్, బనారసి సిల్క్, భాగల్‌పురి సిల్క్, పంజాబ్ లోని ఫుల్కారీ ఆర్ట్, ఆంధ్రప్రదేశ్ లోని కలంకారీతో పాటు, అనేక ఇతర రకాల నూలు, సిల్క్, ఉన్ని వస్త్రాల వంటి విశిష్ట శ్రేణి వస్త్రాలు "ఖాదీ పెవిలియన్" వద్ద ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఆవు పేడతో తయారు చేసిన వినూత్న ఖాదీ ప్రకృతి సిద్ధమైన రంగులు; తోలు వస్తువులు; శ్రేష్టమైన తేనే రకాలు; సౌందర్య సాధనాలు; చేతితో తయారు చేసిన గిరిజన ఆభరణాలు; అస్సాంకు చెందిన వెదురు ఉత్పత్తులు; వాన మూలికలతో తయారు చేసిన ఔషధాలు; అప్పడాలు; డ్రై ఫ్రూట్స్ వంటి, అనేక గ్రామీణ పరిశ్రమలకు చెందిన విస్తృత శ్రేణి ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. దేవాలయాల నుంచి సేకరించిన వ్యర్థ పుష్పాలతో తయారు చేసిన పర్యావరణ అనుకూలమైన అగర్బత్తి కూడా పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తోంది.

వారణాసి సాంస్కృతిక వారతస్వాన్ని చాటి చెప్పేలా 'కాశీ ఉత్సవ్'

న్యూఢిల్లీ, నవంబర్ 16: సుప్రసిద్ధ కాశీ క్షేత్రం ప్రాచీన సంస్కృతిని, వారసత్వ సంపదను ప్రతిబింబిజేసేలా కాశీ ఉత్సవ్ పేరిట 3రోజులపాటు ఒక కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. అలనాటి మహా జ్ఞానులు, సాహితీ వేత్తలైన గోస్వామి తులసీదాస్, సంత్ కబీర్, సంత్ రైదాస్, భారతేందు హరిశ్చంద్ర, మున్షీ ప్రేమ్ చంద్, శ్రీ జైశంకర్ ప్రసాద్ వంటి వారి సేవలను స్మరించుకుంటూ ఈ ఉత్సవం నిర్వహిస్తారు. వారణాసి నగరానికి చెందిన రుద్రాక్ష ఇంటర్నేషనల్ కోఆపరేషన్, కన్వెన్షన్ సెంటర్ ఆధ్వర్యంలో 2021 నవంబరు 16వ తేదీనుంచి 18 వరకూ ఈ ఉత్సవం జరుగుతుంది.

కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ తరఫున ఈ ఉత్సవానికి ఇందిరాగాంధీ జాతీయ కళల కేంద్రం (ఐ.జి.ఎన్.సి.ఎ.) ఆతిథ్యం ఇస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలవుతున్న సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరిట నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఈ ఉత్సవం జరగనుంది. ఈ ఉత్సవ నిర్వహణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, వారణాసి పరిపాలనా యంత్రాంగం తగిన సహాయ, సహకారాలు అందిస్తున్నాయి.

వారణాసి సాంస్కృతిక వారసత్వాన్ని, అద్భుతమైన చారిత్రిక నేపథ్యాన్ని, దేదీప్యమానమైన తేజస్సును దృష్టిలో పెట్టుకుని ఈ నగరాన్ని ఉత్సవం కోసం ఎంపిక చేశారు. వారణాసి నగరం గుండా ప్రవహించే పవిత్ర గంగానది,..ఈ నగరానికి చెందిన పలువురు సుప్రసిద్ధ కళాకారులకు, పండితులకు, రచయితలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అన్ని కాలాల్లో మహామహులకు, మహనీయులకు జన్మనిచ్చిన దేదీప్యమానమైన కాశీ చారిత్రిక నేపథ్యాన్ని గురించి ప్రజలు తెలుసుకునేందుకు ఈ ఉత్సవం దోహదపడుతుంది.

ఈ ఉత్సవంలో ఒక్కో రోజు జరిగే కార్యక్రమాన్ని... ఒక్కో ఇతివృత్తానికి అంకితం చేశారు. అవి: ' కాశీ కే హస్తాక్షర్'; 'కబీర్, రైదాస్.కీ బనీ ఔర్ నిర్గుణ్ కాశీ' 'కవితా ఔర్ కహానీ–కాశీ కీ జుబానీ' అన్న మూడు ఇతివృత్తాలతో ఈ మూడు రోజుల ఉత్సవాన్ని నిర్వహిస్తారు. తొలి రోజు కార్యక్రమంలో సుప్రసిద్ధ రచయితలైన భారతేందు హరిశ్చంద్ర, శ్రీ జైశంకర్ ప్రసాద్ వంటి వారిని గురించి వివరిస్తారు. రెండవ రోజున సుప్రసిద్ధ కవిగాయకులు సంత్ రైదాస్, సంత్ కబీర్ దాస్.ల జీవిత విశేషాలకు ప్రాధాన్యమిస్తారు. చివరి రోజు ఉత్సవంలో గోస్వామి తులసీదాస్, మున్షీ ప్రేమ్చంద్.లకు ప్రాధాన్యమిస్తారు.

పలు రకాల చర్చాగోష్టులు, ప్రదర్శనలు, చలనచిత్ర ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, నాటకాలు, నృత్య ప్రదర్శనల ద్వారా కాశీ నగరానికి చెందిన మహనీయుల వ్యక్తిత్వాలను గురించి వివరిస్తారు. ప్రముఖ కళాకారులు కూడా ఈ ఉత్సవంలో పాలుపంచుకుంటారు. నవంబరు 16వ తేదీ కార్యక్రమంలో 'మై కాశీ హూం' పేరిట ఒక కార్యక్రమాన్ని డాక్టర్ కుమార్ విశ్వాస్ ప్రదర్శిస్తారు. ఇక 'తులసీ కీ కాశీ' పేరిట రూపొందించిన సంగీత కార్యక్రమాన్ని చివరి రోజున పార్లమెంటు సభ్యుడు మనోజ్ తివారీ సమర్పిస్తారు. కుమారి కళాపాణి కోంకాలీ, శ్రీ భువనేశ్ కోంకాలీ, పద్మశ్రీ భారతి బంధు, కుమారి మైథిలీ ఠాకూర్ తదితర కళాకారులు అనేక భక్తి ప్రధానమైన కార్యక్రమాలను ఈ ఉత్సవంలో నిర్వహిస్తారు.

రాణీ లక్ష్మీబాయి జీవిత విశేషాలపై, 'ఖూబ్ లడీ మర్దానీ' పేరిట రూపొందించిన నాటికను నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్.ఎస్.డి.) కళాకారులు నవంబరు 18వ తేదీన ప్రదర్శిస్తారు. ఎన్.ఎస్.డి.కే చెందిన కమారి భారతీ శర్మ దర్శకత్వంలో ఈ నాటికను ప్రదర్శిస్తారు. ఇక జైశంకర్ ప్రసాద్ పద్యకావ్యం ఆధారంగా 'కామయాని: నృత్య నాటకం' పేరిట ఓ కార్యక్రమాన్ని నవంబరు 16న ప్రదర్శిస్తారు. వారణాసి నగరానికి చెందిన శ్రీ వ్యోమేష్ శుక్లా దర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని ప్రదర్శిస్తారు.

వారణాసి నగరంపై ఐ.జి.ఎన్.సి.ఎ. రూపొందించిన చలన చిత్రాల ప్రదర్శనను కూడా ఈ ఉత్సవంలో భాగంగా చేర్చారు. వీరేంద్ర మిశ్రా రూపొందించిన 'బెనారస్ ఏక్ సాంస్కృతిక్ ప్రయోగశాల'; పంకజ్ పరాశర్ దర్శకత్వంలో రూపొందన 'మేరీ నజర్ మేం కాశీ'; 'మన్.భవన్ కాశీ'; దీపక్ చతుర్వేది దర్శకత్వం వహించిన 'కాశీ పవిత్ర భోగోళ్'; సత్యప్రకాశ్ ఉపాధ్యాయ్ రూపొందించిన 'మేడ్ ఇన్ బెనారస్'; కుమారి రాధికా చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన 'కాశీ గంగా విశ్వేశ్వరై'; 'ముక్తి ధాం'; అర్జున్ పాండే రూపొందించిన 'కాశీ కీ ఐతిహాసికత'; 'కాశీ కీ హస్తియాం' వంటి చలన చిత్రాలను ఈ ఉత్సవంలో ప్రదర్శిస్తారు.

మనం చారిత్రాత్మకంగా గరిష్టస్థాయిలో ఎగుమతులు,సేవలు సాధించాం- శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, నవంబర్ 16:సరకుల ఎగుమతులు, సేవల విషయంలో మనం చరిత్రాత్మకంగా ఉన్నతస్థాయిలో ఉన్నామని కేంద్ర వాణిజ్య,పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు,ఆహారంప్రజాపంపిణీ , టెక్స్‌టైల్ శాఖమంత్రి శ్రీ పియూష్ గోయల్ అన్నారు. 40 వ ఐఐటిఎఫ్‌ను ప్రారంభిస్తూ మంత్రి , ప్రపంచదేశాలు ఇండియాను విశ్వసనీయమైన అంతర్జాతీయ భాగస్వామిగా చూస్తున్నాయని , అంతర్జాతీయ సరఫరా చెయిన్ లో చేరామన్నారు.

దేశంలో లాక్‌డౌన్ అమలులో ఉన్నప్పటికీ అంతర్జాతీయ కమ్యూనిటీకి మద్దతునిచ్చే సేవల విషయంలోనూ ఇండియా వెనకడుగు వేయలేదని ఆయన అన్నారు. ఇండియా చారిత్రకస్థాయిలో గరిష్టంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలలలో మున్నెన్నడూ లేని స్థాయిలో విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించినట్టు తెలిపారు. ఇండియా తిరిగి తన కార్యకలాపాలను ముందుకుతీసుకుపోయే స్థితిలో ఉందని ఐఐటిఎఫ్ రుజువుచేస్తున్నదని అన్నారు.

భారతదేశానికి సంబంధించి శ్రీ గోయల్ ఐదుసూత్రాలను ప్రముఖంగా ప్రస్తావించారు.అవి ఆర్థికవ్యవస్థ, ఎగుమతులు, మౌలికసదుపాయాలు, డిమాండ్, డైవర్సిటీ. మెరుగైన మౌలిక సదుపాయాలు, డిమాండ్, అభివృద్ధిలో వైవిధ్యం వంటివి మెరుగైన, నవ భారత ఆకాంక్షలకు అద్దం పడుతుందని అన్నారు..

ఉత్తరప్రదేశ్‌లో మున్నెన్నడూ లేనంతగా మౌలికసదుపాయాలు పెరగడం పట్ల శ్రీ గోయల్ ప్రశంసించారు. ఎగుమతుల అభివృద్ధిపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు.

ఐఐటిఎఫ్ మిషన్ ఆత్మనిర్భర్ భారత్ ను మరింత ముందుకు తీసుకుపోతుందని, ఓకల్ ఫర్ గ్లోబల్ ఆలోచనను ప్రోత్సహిస్తుందని అన్నారు.

ప్రపంచంలో కెల్లా అతిపెద్ద వాక్సినేషన్ కార్యక్రమాన్ని మనం అమలు చేస్తున్నట్టు శ్రీ గోయల్‌చెప్పారు. ఇప్పటికే 110 కోట్లకు పైగా వాక్సిన్ డోస్‌లు వేసినట్టు తెలిపారు. వచ్చే ఏడాది 500 కోట్ల వాక్సిన్ డోస్‌లు ఉత్పత్తి చేయనున్నామని ఆయన అన్నారు. దేశంలో 5 లేదా 6 వాక్సిన్ లు వచ్చే ఏడాది ఉత్పత్తి చేయనున్నామన్నారు. అలాగే ప్రపంచంలోనే తొలి నాసల్ వాక్సిన్,తొలి డి.ఎన్.ఎ వాక్సిన్ కూడా ఇక్కడే ఉత్పత్తి కానున్నదన్నారు. ఇండియా వాక్సిన్ భద్రతను కల్పిస్తుందని, ప్రపంచాన్ని సురక్షిత ప్రాంతంగా నిలుపుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం సురక్షితంగా ఉండేందుకు సమానస్థాయిలో వాక్సిన్ పొందుతుందని ఆయన చెప్పారు.ఐఐటిఎఫ్ ఏడాది తర్వాత తిరిగి తన 40 వ ఎడిషన్‌తో వచ్చిందని శ్రీ గోయల్ చెప్పారు. ఇది రెట్టింపు జోష్‌తో వచ్చిందని ,ఆత్మనిర్భరత, ఆజాది కా అమృత్ మహోత్సవ్ అనే రెండు ఇంజిన్లతో వచ్చిందని ఆయన అన్నారు. స్వల్ప వ్యవధిలో ట్రేడ్ ఫెయిల్ నిర్వహణకు ఐటిపిఒ కృషిని మంత్రి ప్రశంసించారు. ఇందులో 3 వేలమందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారని చెప్పారు. ప్రపంచం ఇండియాను విశ్వసనీయమైన భాగస్వామిగా చూస్తున్నదన్నదానిని ఇది ప్రతిబింబిస్తున్నదని ఆయన అన్నారు. 2021–22 ఆర్థిక సంవత్సరానికి తొలి 4 నెలలలో మున్నెన్నడూ లేనంతటి స్థాయిలో 27 బిలియన్ డాలర్ల మేరకు ఎఫ్.డి.ఐలు తరలి వచ్చినట్టు శ్రీ గోయల్ తెలిపారు. ఇది 2020–21 సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 62 శాతం ఎక్కువ. మున్నెన్నడూ లేనంతటి స్థాయిలో ఎగుమతులు జరిగాయి. మర్చండైజ్ ఎగుమతులు 2021 ఏప్రిల్ –అక్టోబర్ మధ్య 232 బిలియన్ డాలర్లు (2020 అక్టోబర్ తో పోలిస్తే 54 శాతం ఎక్కువ, 2019 ఏప్రిల్ అక్టోబర్‌తో పోలిస్తే 25 శాతం ఎక్కువ)

అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడి సంస్థ ఇండియా సావరిన్ రేటింగ్ అంచనాలను నెగటివ్ నుంచి స్టేబుల్ స్థాయికి పెంచినట్టు తెలిపారు. జిఎస్‌టి వసూళ్ళు అక్టోబర్ లో 1.3 లక్షలకు చేరుకున్నాయి. దివాలి సమయంలో 1.25 లక్షల కోట్ల రూపాయల రిటైల్ అమ్మకాలు జరిగాయి. తయారీ రంగ పిఎంఐ అక్టోబర్ లో 55.9 కి పెరిగిందన్నారు. సేవల పిఎంఐ దశాబ్దకాలపు గరిష్టస్థాయికి అంటే 58.4 కు గత నెలలో చేరింది. ఇండియా ప్రస్తుతం తన ఇన్వెస్టర్ అనుకూల విధానాలతో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని ఆయన అన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్..

హైదరాబాద్ ,నవంబర్ 16: జాతీయా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు హాజరయ్య మైనారిటీ విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులకు సంబంధించి ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కి ల్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం తెలిపారు. 60 రోజుల పాటు కోచింగ్ ఉంటుంద న్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి మాత్రమే అవకాశం కల్పిస్తామ న్నారు.

ఆసక్తి ఉన్న మైనారిటీ విద్యార్థులు తమ దరఖాస్తులను స్టడీ సర్కిల్‌లో డిసెంబర్ 4వ తేదీలోగా సమర్పించాలని ఆయన సూచించారు. జామియా నిజా మియా కాంప్లెక్స్‌లో ఉన్న స్టడీ సర్కిల్ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలన్నారు. ఇతర వివరాలకు040 ? 232361112 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని ఆయన వెల్లడించారు.

జార్ఖండ్ ప్రజలకు జన జాతీయ గౌరవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, భగవాన్ బిర్సా ముండా విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన - శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, నవంబర్ 16:పార్లమెంటు ఆవరణ లోని భగవాన్ బిర్సా ముండా విగ్రహానికి ఈ రోజు, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా, శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, "భగవాన్ బిర్సా ముండా దళితులు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజన వీరుడు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు, నా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. గిరిజన సమాజంతో పాటు మొత్తం దేశ ప్రజలు ఆయనను ఎంతో గౌరవించారు." అని పేర్కొన్నారు.

"నవంబర్ 15వ తేదీని జన జాతీయ గౌరవ దినోత్సవంగా పాటించాలనే నిర్ణయం, భారతీయ చరిత్ర, సంస్కృతిలో గిరిజనుల విశిష్ట స్థానం, సహకారాన్ని గౌరవించడంతో పాటు, రాబోయే తరాలకు ఈ సాంస్కృతిక వారసత్వాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుకోవడానికి స్ఫూర్తి నిస్తుంది." అని కూడా ఆయన తెలియజేశారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, శ్రీ అనురాగ్ ఠాకూర్, జార్ఖండ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "భగవాన్ బిర్సా ముండా జన్మస్థలమైన జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ సందర్భంగా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రజలందరూ, ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సుతో మెలగాలని కోరుకుంటున్నాను." అని చెప్పారు.

నేపథ్యం :

గిరిజన ప్రజల అద్భుతమైన చరిత్ర, సంస్కృతి, విజయాలను స్మరించుకుని, పండుగ జరుపుకోవడానికి ప్రభుత్వం, 2021 నవంబర్, 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తోంది. నవంబర్ 15వ తేదీని జన జాతీయ గౌరవ దినోత్సవంగా జరుపుకోవాలని 2021 నవంబర్, 10న కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

ఈ తేదీ, దేశవ్యాప్తంగా గిరిజన సమాజాలు భగవాన్ గా గౌరవించే శ్రీ బిర్సా ముండా జయంతి. దేశంలో బ్రిటిష్ వలస వ్యవస్థ యొక్క దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా, బిర్సా ముండా ధైర్యంగా పోరాడారు. 'ఉల్గులన్' (విప్లవం) కోసం పిలుపునిస్తూ, బ్రిటిష్ అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ ప్రకటన గిరిజన సమాజాల అద్భుతమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తిస్తుంది. ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకోవడం ద్వారా, భారతీయ శౌర్యం, ఆతిథ్యం, జాతీయ అభిమానం వంటి విలువలను ప్రోత్సహించడంతో పాటు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ కోసం గిరిజనులు చేస్తున్న కృషికి గుర్తింపు లభిస్తుంది.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ సొసైటీ వార్షిక జనరల్ బాడీ మీటింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 16:నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ డైరెక్టర్ ఇన్ చార్జ్ డాక్టర్ పుష్కర్ శర్మ... ఇన్ఫమేషన్, వ్యాధికారకత, వృద్ధాప్యం, రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రించే ప్రాథమిక ప్రక్రియల గురించి ఎన్ఐఐ సంస్థ చేసిన పని గురించి వివరించారు. ఇన్ఫెక్షన్ మరియు రోగనిరోధక శక్తి, పరమాణు రూపకల్పన, జన్యు నియంత్రణ, పునరుత్పత్తి మరియు అభివృద్ధితో సహా వివిధ పరిశోధనా రంగాలపై దృష్టి కేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ఆధునిక జీవశాస్త్రంలో అత్యాధునిక ప్రక్రియల ద్వారా పరిశోధన సమయాన్ని, వ్యయాన్ని తగ్గించినట్లు తెలిపారు.

వ్యాక్సిన్ కోసం ప్రత్యేకంగా పరివర్తన పరిశోధన వైపు గుర్తించదగిన స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. క్రియారహితం చేయబడిన వైరస్ వ్యాక్సిన్ బీబీవీ152/కోవాగ్జిన్... సార్స్‌కోవీ2కి బలమైన సెల్యులార్ రోగనిరోధక జ్ఞాపకశక్తిని మరియు డెల్టా, ఆల్ఫా, బీటా మరియు గామా యొక్క వైవిధ్యాలను కలిగి ఉందని, ఇది కనీసం 6 నెలల వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. కోవిడ్ 19 పరిశోధన కోసం కూడా ఎన్ఐఐ సేవలందించిందని, కోవిడ్ 19ను ఎదుర్కొనేందుకు 65 మంది మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణనిచ్చిందని చెప్పారు. అంతేకాకుండా 30వేలకుపైగా నమూనాలను పరిశీలించడమే కాకుండా పాజిటివ్ నమూనాలను జీనోమ్ సక్వెన్స్ కోసం పంపామని చెప్పారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి జితేంద్ర సింగ్.. గత 40 ఏళ్లుగా పరిశోధన రంగంలో ఎన్ఐఐ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఆస్టియో ఆర్థరైటిస్ (ఏవో) కోసం ఎన్ఐఐ కొల్లాజెన్ ఆధారిత హెర్బల్ సూత్రీకరణను కూడా అభివృద్ధి చేసిందని డాక్టర్ శర్మ వివరించారు. ఈ సూత్రీకరణలో (ఎస్జీ002)లో బయోయాక్టివ్ కొల్లాజెన్ పెప్టైడ్ మరియు రెండు హిమాలయ మొక్కల ఆల్కహాలిక్ సారం ఉన్నాయన్నారు. తదుపరి తరం ఇన్ఫుఎంజా వ్యాక్సినేషన్ కోసం ఎన్ఐఐ సంస్థ ఇండో–యూరోపియన్ కన్సార్టియంలో కూడా భాగమని శర్మ తెలిపారు. ఈ సంస్థ కోబ్రా (కంప్యూటేషనల్‌గా ఆప్టిమైజ్డ్ బ్రాడ్లీ రియాక్టివ్ యాంటిజెన్) వ్యాక్సిన్‌పై పనిచేస్తున్న సమూహంలో భాగమని గుర్తుచేశారు. కాలానుగుణ మరియు మహమ్మారి జాతులను కవర్ చేసే ఒక దశాబ్దంలో ఇన్ఫుఎంజా జాతుల క్రమాన్ని విశ్లేషించడం ద్వారా ఇది అభివృద్ధి చేయబడుతుంది. గత రెండు దశాబ్దాల పరిశోధనల ఆధారంగా.. కోబ్రా వ్యాక్సిన్ కాలానుగుణ ఫ్లూ, ఫ్లూ యొక్క అన్ని అంటువ్యాధుల రకాలు మరియు కొత్తగా ఉద్భవిస్తున్న ఫ్లూ జాతుల నుండి రక్షణను అందించగలదని భావిస్తున్నారు. అధ్యయనం కోసం ఎన్ఐఐ క్యాంపస్‌లో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఎన్వైవీఏబీఎస్ఎల్3 సదుపాయాలు కల్పించబడుతున్నాయి చెప్పారు. దీనిని దేశంలోని ఇతర పరిశోధకులతో కూడా పంచుకుంటారని చెప్పారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ చేసిన పరిశోధనలు ప్రచురించబడ్డాయని, పేటెంట్ హక్కులు కూడా పొందాయని శర్మ చెప్పారు. సైన్ సేతు కార్యక్రమం ద్వారా కళాశాల మరియు పాఠశాల విద్యార్థుల కోసం ఎన్ఐఐ క్రమం తప్పకుండా ఆన్‌లైన్ వెబ్‌నార్లను నిర్వహిస్తోందన్నారు. ఎన్ఐఐ అధ్యాపకుల ఉపన్యాసాలు, సంభాషణ ఉపన్యాసాలు మరియు గెస్ట్ లెక్చరర్లతో ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తోందన్నారు. నీతి ఆయోగ్సూచించిన ఆస్పిరేషనల్ జిల్లాల్లో ఎన్ఐఐ సైన్స్ మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తోందని సంస్థ డైరెక్టర్ ఇన్ చార్జ్ డాక్టర్ పుష్కర్ శర్మ వివరించారు.

ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్ పక్క..

హైదరాబాద్ ,నవంబర్ 16దీర్ఘకా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను చేపట్టడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీఎం కేసీఆర్ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు త్వరలో పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని సూచించినట్లుగా విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపినట్లుగా టీఆర్‌టీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్) నేతలు వెల్లడించారు.

టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.అశోక్ కుమార్, కటకం రమేష్ లతో కూడిన బృందం ఉపాధ్యా య, విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం మంత్రిని హైదరా బాద్‌లో కలిసినట్లు ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ పదోన్న తులు, బదిలీల ప్రక్రియతో పాటు అంతర్ జిల్లా బదిలీలను త్వరి తగతిన చేపట్టడానికి ఈమేరకు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు ఇతర మహిళా ఉద్యోగులకు మాదిరిగానే 27 ఆకస్మిక సెలవులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రైతుల రాజధానే కాదు.. ఏపీ ప్రజలందరిదీ: హైకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 16:రాజధాని అమరావతిపై ఏపీ హైకోర్టులో రెండోరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా అమరావతిపై హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి రైతుల రాజధానే కాదు.. ఏపీ ప్రజలందరి రాజధాని అని వ్యాఖ్యానించారు. 30 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారన్నారు. రాజధాని అమరావతి.. విశాఖ, కర్నూలు సహా అందరిదీ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం కోసం పోరాడడం అంటే కేవలం వాళ్ల కోసం పోరాడడం మాత్రమే కాదని, దేశ ప్రజలందరి కోసం పోరాడడమేనని చెప్పారు. ఆ స్వాతంత్ర్యం కేవలం సమరయోధులకు సంబంధించినది మాత్రమే కాదని, దేశ ప్రజలందరికీ చెందినదని సీజే మిశ్రా స్పష్టం చేశారు.

పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. అమరావతికి సంబంధించిన కీలక అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అమరావతి కోసం రైతులు తమ జీవనోపాధిని త్యాగం చేశారని చెప్పారు. రాష్ట్ర రాజధాని, అభివృద్ధి కోసం వెలకట్టలేని త్యాగాలు చేశారని న్యాయవాది శ్యామ్ దివాన్ ఏపీ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. వీలైనంత త్వరగా అమరావతిని అభివృద్ధి చేయాలని.. గత ప్రభుత్వం ఇచ్చిన న్యాయబద్ధమైన హామీలను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. రాజకీయ విద్వేషాలతో అమరావతిని ప్రభుత్వం ఘోస్ట్ క్యాపిటల్‌గా ప్రభుత్వం మార్చేసిందని వాదించారు.

మహిళల రక్షణకు కు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇంచార్జ్ సి.ఐ సోమయ్య సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థునులకు ఈ రోజు బాలలపై అఘాయిత్యాలు, మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలు మానవ అక్రమ రవాణా మరియు డయల్100 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు...×

ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ

మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు.మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయడం అని తెలిపినారు. అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 18 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని. బాల్యం ఎంతో మధురమైనదని పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే బాల్యం ఎంతో ముఖ్యమైనదని అట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని పై ఉన్నదని అన్నారు.ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఎ హెచ్ టియూ బృందం ఆవశ్యకతను తెలియపరచే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు...

ఈ కార్యక్రమంలో సి.ఐ సోమయ్య ఏ హెచ్ టియూ , బృందం పాఠశాల ఉపాధ్యయులు విద్యార్థి విద్యార్థునులు పాల్గొన్నారు..



మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో వివిధ రైల్‌వే పథకాలను దేశ ప్రజలకు అంకితంచేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మధ్య ప్రదేశ్ లోని భూపాల్ లో వేరు వేరు రైల్ వే ప్రాజెక్టుల ను ఈ రోజు న దేశ ప్రజల కు అంకితం చేశారు. పునర్ అభివృద్ధి పరచిన భూపాల్ లోని రాణి కమలాపతి రైల్ వే స్టేషన్ ను ఆయన దేశ ప్రజల కు అంకితం చేశారు. గేజ్ మార్పిడి జరిగిన మరియు విద్యుతీకరణ పని పూర్తి అయిన ఉజ్జయిని-ఫతేహాబాద్ చంద్రావతిగంజ్ బ్రాడ్ గేజ్ సెక్షను ను, భోపాల్-బాడ్ ఖేరా సెక్షన్ లో మూడో మార్గాన్ని, విద్యుతీకరణ జరిగిన మాతేలా-నిమర్ ఖేరీ బ్రాడ్ గేజ్ సెక్షన్ ను మరియు విద్యుతీకరణ జరిగిన గుణ-గ్వాలియర్ సెక్షన్ లు సహా రైల్ వేల కు చెందిన అనేక ఇతర కార్యక్రమాల ను కూడా ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం ఇచ్చారు. ప్రధాన మంత్రి ఉ జ్జయిని-ఇందౌర్ మధ్య మరియు ఇందౌర్-ఉజ్జయిని మధ్య కొత్త గా రెండు ఎమ్ఇఎమ్ యు.. 'మెము' (ఓఇఓజ) ట్రయిన్ లకు ప్రారంభ సూచకంగా ఆకుపచ్చని జెండా ను చూపెట్టారు. ఈ సందర్భం లో మధ్య ప్రదేశ్ గవర్నర్, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి లతో పాటు కేంద్ర రైల్ వే శాఖ కేంద్ర మంత్రి పాలుపంచుకు న్నారు.ప్రధాన మంత్రి సభికుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చరిత్రాత్మకం అయినటువంటి భోపాల్ రైల్ వే స్టేషన్ సరికొత్త రూపాన్ని సంతరించుకోవడం ఒక్కటే కాకుండా రాణి కమలావతి గారి పేరు ను దీనికి జోడించడం వల్ల ఆ రైల్ వే స్టేషన్ కు ఉ న్న ప్రాముఖ్యం కూడా వృద్ధి చెందింది అని అన్నారు. ఈ రోజు న భారతీయ రైల్ వే ల గౌరవం కూడా గోండ్ వానా గౌరవాని కి జత కలిసింది అని ఆయన అన్నారు. ఆధునిక రైల్ వే ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయడాన్ని వైభవోపేతమైన చరిత్ర మరియు సమృద్ధమైన ఆధునిక భవిత ల మేలు కలయిక గా ప్రధాన మంత్రి అభివర్ణించారు. అలాగే, 'జన జాతీయ గౌరవ్ దివస్' సందర్భం లో ప్రజల కు ఆయన శుభాకాంక్షల ను కూడా తెలియ జేశారు. ఈ పథకాలు మధ్య ప్రదేశ్ ప్రజల కు మేలు చేస్తాయి అని ఆయన అన్నారు.

భారతదేశం ఏ విధం గా మారుతోంది, కలలు ఏ విధం గా నెరవేరగలుగుతాయి అనడానికి ఒక ఉదాహరణ గా భారతీయ రైల్ వేలు ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. "ఆరేడేళ్ళ కిందటి వరకు భారతీయ రైల్ వే లతో ఎవరు తటస్థపడినప్పటికీ భారతీయ రైల్ వేల ను శాపనార్థాలు పెట్టడం జరిగేది. స్థితి మారడం పై ప్రజలు వారి ఆశ ను వదలి వేసుకొన్నారు. కానీ, ఎప్పుడైతే దేశం తన సంకల్పాల ను సాధించుకోవడానికి మనస్ఫూర్తి గా ఏకం అయిందో అప్పుడు మెరుగుదల చోటు చేసుకొంటుంది, మరి మార్పు వస్తుంది; దీనిని మనం గత కొన్ని సంవత్సరాలు గా నిరంతరం గమనిస్తున్నాం" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

దేశం లో ఒకటో ఐఎస్ఒ సర్టిఫికెట్ లభించిన, అలాగే ఒకటో పిపిపి నమూనా పై ఆధారపడినటువంటి రైల్ వే స్టేషన్.. అదే రాణి కమలాపతి రైల్ వే స్టేషన్.. ను దేశ ప్రజల కు ఈ రోజు న అంకితం చేయడం జరిగిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఒక కాలం లో విమానాశ్రయం లో లభ్యమైన సౌకర్యాలు ప్రస్తుతం రైల్ వే స్టేషన్ లో అందుబాటు లోకి వచ్చాయని ఆయన అన్నారు.

భారతదేశం ప్రస్తుతం ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణం లో రికార్డు పెట్టుబడుల ను పెట్టడం ఒక్కటే కాకుండా ప్రాజెక్టు లు జాప్యం కాకుండాను, ఎటువంటి అడ్డంకి అనేది లేకుండాను జాగ్రత్త వహిస్తున్నట్లు కూడా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఇటీవలే ఆరంభమైన 'పిఎమ్ గతిశక్తి నేశనల్ మాస్టర్ ప్లాన్' ఈ సంకల్పాన్ని నెరవేర్చుకోవడం లో దేశాని కి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. రైల్ వే సంబంధిత మౌలిక సదుపాయల కల్పన పథకాలు పథక రచన దశ నుంచి కదలిక ను అందుకొనేందుకు ఏళ్ళు పట్టిన కాలం అంటూ ఒకటి ఉండిందని ప్రధాన మంత్రి అన్నారు. కానీ, ప్రస్తుతం భారతీయ రైల్ వేలు కొత్త పథకాల ను గురించిన ప్రణాళికల ను వేయడం లో అతి శీఘ్రత ను కనబరుస్తూ ఆ ప్రణాళికల ను అనుకొన్న కాలాని కి పూర్తి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

భారతీయ రైల్ వేలు దూరాల ను కలిపేటటువంటి ఒక సాధనం మాత్రమే కాదని, దేశ సంస్కృతి ని, పర్యటన ను, తీర్థయాత్రల ను కలిపేటటువంటి ముఖ్యమైన మాధ్యమం గా కూడా అవుతోందని ప్రధాన మంత్రి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక దశాబ్దాల తరువాత మొట్టమొదటి సారిగా భారతీయ రైల్ వేల కు చెందిన ఈ యొక్క సామర్ధ్యాన్ని ఇంత భారీ ఎత్తున అన్వేషించడం జరుగుతోందని ఆయన అన్నారు. ఇంతకు ముందు రైల్ వేల ను పర్యటన కోసం ఉ పయోగించినప్పటికీ, అది ఒక ప్రీమియమ్ క్లబ్ కు పరిమితం అయిందని ఆయన అన్నారు. ప్రప్రథమం గా సామాన్య వ్యక్తి కి సమంజసమైన ధరల లో పర్యటన తో పాటు తీర్థ యాత్ర తాలూకు ఆధ్యాత్మిక అనుభవాన్ని కూడా అందించడం జరుగుతోంది అని ఆయన అన్నారు. రామాయణ్ సర్క్యూట్ ట్రైన్ ఆ కోవ కు చెందిన వినూత్నమైన ప్రయాస అని ఆయన చెప్పారు.పరివర్తన తాలూకు సవాలు ను స్వీకరించి, అమలు లోకి తీసుకు వస్తున్నందుకు గాను రైల్ వే లను ఆయన అభినందించారు.

టైరు పేలి వాహనం బోల్తా.. ఐదుగురు మృత్యువాత

షోలాపూర్, నవంబర్ 16:: మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాహనం టైరు పేలి వాహనం బోల్తాపడిన సంఘటన ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. అక్కల్‌కోట్-సోలాపూర్ హైవేపై కుంభర్లి గ్రామ సమీపంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వాహనం కుంభర్లి గ్రామం సమీపంలోకి రాగా.. కుడి వైపున టైరు అకస్మాత్తుగా పేలడంతో అదుపు తప్పి బోల్తాపడిందని అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ అతుల్ భోసలే తెలిపారు. ప్రమాదంలో ఇద్దరు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, ముగ్గురు ఆసుప్రతిలో మరణించారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతున్నారు.

విద్యార్థుల ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలి:: అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థుల ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కళాశాల, పాఠశాల స్థాయి ఉపకార వేతనములపై అధికారులు, కళాశాల ప్రిన్సిపాళ్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 817 పోస్ట్ మెట్రిక్, 3 వేల 832 ప్రి మెట్రిక్ ఉపకార వేతనాలు పొందే అర్హతగల విద్యార్థినీ విద్యార్థులు వున్నారన్నారు. అర్హత గల వారందరు ఉపకార వేతనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ప్రీ మెట్రిక్ ఉపకార వేతనం మంజూరుకు కులం, ఆదాయం ధృవీకరణలు తప్పనిసరి కావున, సంబంధిత మండల తహశీల్దార్లు ధృవీకరణల జారీకి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక సదరన్ క్యాంపు ఏర్పాటుచేసి, ధృవీకరణలు ఇవ్వాలన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని విద్యార్థులందరికి ఖాతాలు ఇచ్చే విధంగా ఎల్డిఎం బ్యాంకులకు సూచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు పాఠశాల నేషనల్ స్కాలర్ షిప్ పోర్ట్ లో నమోదవ్వాలని, ప్రతి సంవత్సరం కెవైసి ఫామ్ సమర్పించాలని ఆయన తెలిపారు. కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారుల సమన్వయంతో లక్ష్యం పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి భాస్కర్ రెడ్డి, ఎల్డిఎం రంగారెడ్డి, మండల విద్యాధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కాంప్లెక్స్ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు

జన జాతీయ గౌరవ దినోత్సవ మహా సమ్మేళనంలో జనజాతీయ సామాజిక సంక్షేమం కోసం పలు కీలక పథకాలకు ప్రధానమంత్రి శ్రీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 16: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ జనజాతీయ గౌరవ దినోత్సవ మహా సమ్మేళనంలో భాగంగా జనజాతీయ సామాజిక వర్గం సంక్షేమం లక్ష్యంగా పలు కీలక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ మేరకు మధ్యప్రదేశ్‌లో 'రేషన్ ఆప్కే గ్రామ్' పథకానికీ ప్రధాని శ్రీకారం చుట్టారు. దీంతోపాటు 'మధ్యప్రదేశ్ సికిల్ సెల్ (ఎర్రరక్తకణ అవకరం) మిషన్'ను కూడా ఆయన ప్రారంభించారు. అటుపైన దేశవ్యాప్తంగా 50 ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ వీరేంద్ర కుమార్, ముఖ్యమంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్‌సహా శ్రీ జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రులు శ్రీ ప్రహ్లాద్ ఎస్.పటేల్, శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, డాక్టర్ ఎల్.మురుగన్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- భారత్ ఇవాళ తొలి జనజాతీయ గౌరవ దినోత్సవం నిర్వహించుకుంటున్నదని చెప్పారు. ఈ మేరకు "స్వాతంత్ర్యానంతరం తొలిసారి దేశంలోని గిరిజన సమాజం కళలు.. సంస్కృతిసహా స్వాతంత్ర్య ఉద్యమం-జాతి నిర్మాణంలో వారి పాత్రను గుర్తించి సగర్వంగా స్మరించుకుంటూ భారీస్థాయిలో గౌరవిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. గిరిజన సమాజంతో తన సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ- వారి ఆధ్యాత్మిక, సాంస్కృతిక జీవన సుసంపన్నత గురించి ప్రస్తావించారు. గిరిజన సంస్కృతిలో వారి పాటలు, నృత్యాలన్నటిలోనూ ఒక జీవితకాలపు పాఠాలు అంతర్లీనంగా ఉంటాయని, ఆ మేరకు అవి మనకెంతో బోధిస్తాయని ప్రధాని వివరించారు.

స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరులు, వీరనారుల స్ఫూర్తిదాయక గాథలను వెలుగులోకి తెచ్చి కొత్త తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధానమంత్రి అన్నారు. మన దేశం బానిసత్వపు సంకెళ్లలో నలుగుతున్న సమయాన విదేశీ పాలనపై ఖాసీ-గారో ఉద్యమం, మిజో ఉద్యమం, కోల్ ఉద్యమం వంటి అనేక పోరాటాలు సాగాయని గుర్తుచేశారు. "గోండు మహారాణి వీర దుర్గావతి సాహసం? లేదా రాణి కమలాపతి నిరుపమాన త్యాగాలను దేశం ఎన్నటికీ మరువలేదు. అలాగే వీరులైన భిల్లులు భుజంభుజం కలిపి ఎన్నో త్యాగాలు చేశారు? అలాంటి వీరుల తోడ్పాటులేని వీర మహారాణా ప్రతాప్ పోరాట స్ఫూర్తిని కూడా ఊహించలేం" అని ప్రధానమంత్రి వివరించారు.

అదేవిధంగా ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను భవిష్యత్తరాలతో సంధానించడంలో శివసాహిర్ బాబాసాహెబ్ పురందరే పోషించిన పాత్ర సదా స్మరణీయమని ప్రధానమంత్రి అన్నారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రసిద్ధ చరిత్రకారుడు ఇవాళ ఉదయం కన్నుమూసిన నేపథ్యంలో ప్రధాని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. "బాబాసాహెబ్ పురందరే దేశం ముందుంచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలు నిరంతరం మనకు ప్రేరణనిస్తాయి. బాబాసాహెబ్ పురందరే గారికి నేను హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "జాతి నిర్మాణంలో గిరిజన సమాజం పోషించిన పాత్ర గురించి మనమివాళ జాతీయ వేదికలపై చర్చిస్తుంటే కొందరు ఆశ్చర్యపోతున్నారు. భారతదేశ సంస్కృతిని బలోపేతం చేయడంలో గిరిజన సమాజం ఎంతగా కృషిచేసిందో అటువంటివారు ఎన్నటికీ అర్థం చేసుకోలేరు" అన్నారు. గిరిజన సమాజం పాత్ర గురించి ఇంతవరకూ ఎవరూ దేశప్రజలకు చెప్పకపోవడం? చెప్పినా అది అత్యంత పరిమిత సమాచారం మాత్రమే కావడం అందుకు కారణమని పేర్కొన్నారు. "స్వాతంత్ర్యం తర్వాత దశాబ్దాలపాటు దేశాన్ని పాలించినవారు తమ స్వార్థ రాజకీయాలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చినందువల్లే ఇలా జరిగింది" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. అయితే, నేడు దేశంలోని మిగిలిన ప్రాంతాలతో సమానంగా గిరిజన ప్రాంతాల్లోనూ పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు, పాఠశాల, రహదారి, ఉచిత చికిత్స వంటి అన్ని సౌకర్యాలూ లభిస్తున్నాయని ప్రధానమంత్రి వెల్లడించారు.

అన్ని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనూ గిరిజన జనాభా అధికంగా ఉన్న ప్రగతికాముక జిల్లాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధానమంత్రి తెలిపారు. సంపద, వనరులపరంగా దేశంలోని గిరిజన ప్రాంతాలు సదా సుసంపన్నమైనవని ఆయన వ్యాఖ్యానించారు. కాని, "గతంలో ప్రభుత్వాలను నడిపినవారు ఈ ప్రాంతాలను దోచుకునే విధానాన్ని అనుసరించారు. దీనికి భిన్నంగా మేము ఈ ప్రాంతాల సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకునే విధానాన్ని అనుసరిస్తున్నాం" అని ప్రధాని చెప్పారు. అటవీ చట్టాలను మార్చడం ద్వారా గిరిజన సమాజానికి అటవీ సంపద ఏ విధంగా అందుబాటులోకి వచ్చిందీ ఆయన విశదీకరించారు.

ఇటీవల పద్మ అవార్డుల ప్రదాన వేడుక నిర్వహించిన సంగతిని ప్రధాని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గిరిజన సమాజం నుంచి అవార్డు స్వీకరించేందుకు రాష్ట్రపతి భవన్ చేరుకున్న వారిని చూసి ప్రపంచంగ్ర్భాంతికి గురైందన్నారు. గిరిజన, గ్రామీణ సమాజాల్లో తమదైన కృషి కొనసాగిస్తున్నవారే దేశానికి నిజమైన జాతిరత్నాలని కొనియాడారు. నేడు గిరిజన కళాకారుల ఉత్పత్తులకు జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రాచుర్యం లభిస్తోందని, ఇంతకుముందు అడవులలో పండించే 8 లేదా 10 పంటలకు మాత్రమే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) లభించేదని, ఇవాళ 90కి మించి అటవీ ఉత్పత్తులకు 'ఎంఎస్‌పి' ఇవ్వబడిందని గుర్తుచేశారు. అలాగే ఇటువంటి జిల్లాలకు 150కిపైగా వైద్య కళాశాలలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. వీటితోపాటు 2500కి మించి వన్‌ధన్ వికాస్ కేంద్రాలతో 37 వేలకు పైగా స్వయం సహాయక సంఘాలు సంధానించబడి ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా 7 లక్షల ఉద్యోగాల సృష్టికి వీలు కల్పిస్తూ 20 లక్షల భూమి 'పట్టాలు' ఇవ్వబడ్డాయన్నారు. అదేవిధంగా గిరిజన యువతకు నైపుణ్య కల్పన, విద్యపై ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపుతోందని తెలిపారు. గడచిన 7 సంవత్సరాల్లో 9 కొత్త గిరిజన పరిశోధన సంస్థలు అదనంగా జోడించబడ్డాయన్నారు. నూతన విద్యా విధానంలో మాతృభాషకు ప్రాధాన్యమివ్వడం వల్ల గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని ప్రధానమంత్రి అన్నారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

ధర్మకేతనం సాహిత్య కళాపీఠం (రి.నెం.663/2017)

సంయుక్త నిర్వహణలో

కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ రచించిన "గజల్ జోత్స్న" పుస్తకావిష్కరణ మరియు అవార్డుల ప్రధానోత్సవ సభ

తేది : 29-11-2021 సోమవారం, సా॥ 6.00 గం.లకు, వేదిక : రవీంద్రభారతి సెమినార్ హాల్, హైదరాబాద్.

బ్రహ్మశ్రీ నారాయణదాసు శ్రీరామాచార్యులు స్మారక సాహితీ పురస్కారం - 2020
స్వీకర్త : విద్వత్కవి సాహితీ సుధానిధి డా॥ తిరుమల శ్రీనివాసాచార్య గారు

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2019
స్వీకర్త : డా॥ రాధ సారంగ పాణి గారు
హెచ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2020
స్వీకర్త : ప్రఖ్యాత నవలారచయిత్రి శ్రీమతి పోల్కంపల్లి శాంతాదేవి గారు

కార్యక్రమం

సభాధ్యక్షులు : శ్రీ సారిపల్లి కొండల్ రావు, సాంస్కృతిక బంధు
ముఖ్య అతిథి - ఆవిష్కర్త : డా. కె.వి. రమణాచారి, విశ్రాంత ఐ.ఏ.యస్. అధికారి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
ప్రత్యేక అతిథి, పుస్తక సమీక్షకులు : శ్రీ బిక్కి కృష్ణ, సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ కవి, విమర్శకులు
గౌరవ అతిథులు : శ్రీ బైస దేవదాస్, నేటి నిజం పత్రిక సంపాదకులు
శ్రీ సూరారం శంకర్, ప్రముఖ గజల్ కవి
ఆత్మీయ అతిథులు : శ్రీ పొత్తూరి సుబ్బారావు సాహితీ కిరణం సంపాదకులు
శ్రీ అవుసుల భానుప్రకాశ్ అవధాని
శ్రీ జె. రామకృష్ణరాజు ప్రముఖ కవి
శ్రీ ఇరువింటి వెంకటేశ్వరశర్మ ప్రముఖ కవి

ప్రముఖ కవులచే కవిసమ్మేళనం

శ్రీమతి శైలజా మిత్ర, శ్రీమతి శిష్టామాధవి, శ్రీమతి సుధారాణి, శ్రీమతి వాసిరెడ్డి మల్లీశ్వరీ, డా॥ గడ్డం శ్యామల, శ్రీమతి శశిబాల, శ్రీమతి పి.వి. సుజాత, శ్రీమతి రాజేశ్వరీ, శ్రీమతి పున్న విజయలక్ష్మీ, శ్రీమతి అరుణ కుమారి, శ్రీమతి గూడూరు విజయ లక్ష్మీ, శ్రీమతి వీణ, శ్రీ సిరికొండ నరసింహరాజు, శ్రీ ఉదయబాబు కొత్తపల్లి, శ్రీ మధుసూదన శర్మ, శ్రీ గన్నోజు శ్రీనివాసాచారి, శ్రీ కావ్యసుధ, శ్రీ కపిలవాయి అశోక్ బాబు, శ్రీ కామేశ్వరరావు, శ్రీ జెల్ది విద్యాధర్ రావు, శ్రీ అబ్దుల్ రషీద్, డా॥ ఎం. నాగేశ్వరరావు, శ్రీ సుతారపు వెంకటనారాయణ, శ్రీ ప్రతాపవెంకట సుబ్బారావు, డా॥ హన్మంత రెడ్డి

సభాసమన్వయం: శ్రీ పెద్దూరి వెంకటదాసు

ఆహ్వానం: ఎన్వీ రఘువీర్ ప్రతాప్, సెల్ : 9440551552

ఆర్టీసీ బస్సులో ప్రేమజంట వాంతులు.. అనంతరం మృతి

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16:: జిల్లా పరిధిలోని అశ్వారావుపేటలో విషాదం నెలకొంది. ఓ ఇద్దరు ప్రేమికులు అశ్వారావుపేట బస్టాండ్‌లో కొత్తగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో మృతి చెందారు.

వివరాల్లోకి వెళ్తే.. చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామానికి చెందిన పొర్రొళ్ల జగ్గారావు(28) ఆటో నడివించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు.. జగ్గారావు ఆటోలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రతి రోజు వెళ్లేవారు. ఈ క్రమంలో జగ్గారావు.. మాయర అనూష(14) అనే విద్యార్థిని మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. అనూష చంద్రుగొండ జడ్పీహెచ్‌ఎస్‌లో 9వ తరగతి చదువుతోంది.

ఆటోలో చిగురించిన ప్రేమ.. ఆర్టీసీ బస్సులో ఆవిరైపోయింది..

అయితే సోమవారం మధ్యాహ్నం సదరు బాలిక పాఠశాలలోనే బ్యాగు వదిలేసి బయటకు వచ్చింది. అనంతరం జగ్గారావుతో కలిసి అశ్వారావుపేటకు వచ్చారు. మంగళవారం మధ్యాహ్నం అశ్వారావుపేట బస్టాండ్‌లో కొత్తగూడెం డిపోకు చెందిన బస్సు ఆగడంతో.. ప్రేమికులిద్దరూ బస్సెక్కి కూర్చున్నారు. అంతకుముందే వారు పురుగుల మందు సేవించారు. బస్సులోనే ఆ ప్రేమికులు వాంతులు చేసుకోవడాన్ని కండక్టర్ గమనించాడు. దీంతో బస్సు డ్రైవర్ నేరుగా బస్సును పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లాడు. అపస్మారకస్థితిలోకి వెళ్లిన వారిద్దరిని అశ్వారావుపేట ఆస్పత్రికి పోలీసులు తరలించారు. చికిత్స పొందుతూ ప్రేమికులిద్దరూ మృతి చెందారు. ఆటోలో చిగురించిన వారి ప్రేమ ఆర్టీసీ బస్సులో ఆవిరైపోయింది.

విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా ఉంటు? విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు వార్షిక తనిఖీలో భాగంగా వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయం తో పాటు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తనిఖీ చేశారు .వేములవాడ సబ్ డివిజన్ స్థాయిలో నమోదైన కీలకమైన కేసుల దస్త్రాల తనిఖీలు చేపట్టారు,డివిజన్ పరిధిలోని నమోదైన ప్రధాన కేసులు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వివరాలను మరియు పెండింగ్ ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది.డివిజన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు..పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణను,5ఎ అమలు చేసిన తీరును అడిగి తెలుసుకున్నారు.రికార్డ్ రూమ్,రైటర్ రూమ్,రిసెప్షన్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు..అనంతరం జిల్లా ఎస్పీమాట్లాడుతూపెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు దర్యాప్తు పూర్తిచేసి న్యాయస్థానంలో నిందితులను ప్రవేశ పెట్టాలని సూచించారు,పోలీస్ కేసుల విచారణ సమయంలో సాక్ష్యులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి నిందితులకు కఠినమైన శిక్షపడే విధంగా రుజువు చేయాలని సూచించారు..ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉ పయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు...

పోలీస్ స్టేషన్లో ఫంక్షనల్ వర్టికల్స్ అమలు తీరును రిసెప్షన్, పనితీరు,100డయల్ ఎంత సమయంలో స్పందిస్తున్నారు, కోర్టు, సమన్స్, స్టేషన్ రైటర్, బ్లూ కోల్ట్స్ వర్టికల్స్ అమలుతీరును పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్లో ఫంక్షనల్ వర్టికల్స్ గురించి ఎస్పైలు నిత్యం పర్యవేక్షించి పక్కాగా అమలు చేయాలని చెప్పారు..అనంతరం సిబ్బందితో మాట్లాడుతు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.అనంతరం ఎస్పీ సిబ్బందితో కలసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రకాంత్ ,సి.ఐ వెంకటేష్ ,ఎస్.ఐ లు రాజశేఖర్, రామచంద్రం, ప్రొహిబిషినరి ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

ఢిల్లీలో సైకిల్ తొక్కుతూ ప్రగతి మైదాన్‌కు కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16: కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ ఈ ఉదయం ఢిల్లీలో సైకిల్ తొక్కుతూ ప్రగతి మైదాన్‌కు వెళ్లారు. ప్రగతి మైదాన్‌లో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం కోసం ఆయన అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హాల్ నెంబర్ 11 దగ్గర మీడియాతో మాట్లాడిన మన్సుక్ మాండవీయ.. ఈ రోజు తాను ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం కోసం ఇక్కడికి వచ్చానన్నారు. సైకిల్ వినియోగంవల్ల ఎన్నో లాభాలున్నాయని చెప్పారు. ఫిట్‌గా, హెల్దీగా, బలంగా ఉండటానికి సైకిలింగ్ తోడ్పడుతుందన్నారు. సైకిలింగ్‌ను ప్రమోట్ చేయడం కోసం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సైకిలింగ్ క్లబ్‌లతో కలిసి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ తెలిపారు. కాగా, మాండవీయ సైకిలింగ్‌తో ప్రజల దృష్టిని ఆకర్షించడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఒకసారి ఆయన పార్లమెంట్‌కు కూడా సైకిల్ తొక్కుతూ వెళ్లారు. తనకు సైకిలింగ్ అంటే చాలా ఇష్టమని మంత్రి చెప్పారు.

186 రోజులుగా అన్నదాన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): మైవేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న నిత్యాన్నదాన కార్యక్రమము మంగళవారం నాటికి 186 రోజులకు చేరుకుంది. దాతల సహకారంతో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. నేటి అన్నదాన కార్యక్రమం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు, పార్కింగ్ స్థలంలో, భీమేశ్వరాలయం ముందు ఉన్న యాచకులకు , అన్నార్థులకు మొత్తం 80 మందికి అన్నదానం, స్వీట్స్, కేకు పంపిణీ చేయడం జరిగినదని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. 186 రోజులుగానిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. నిత్యాన్నదానం చేస్తున్న క్రమంలో నేటి అన్నదాతలుగా ×నగుబోతు రవీందర్, రొక్కం నర్సింహారెడ్డి, గరగ చంద్రమౌళి, ఆసియన్ పెయింట్స్, హైదరాబాద్, మామిండ్ల వెంకటేష్ దంపతులు× వారి కుటుంబసభ్యులు అందించిన విరాళాలతో నేటి అన్నదానం నిర్వహించడం జరిగింది.దాతలు చేస్తున్న సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమం లక్ష్యంతో ముందుకు సాగడం జరుగుతుం దని, అన్నదానం మహాదానం అని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, జూలపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ది రెచ్చ గొట్టే యాత్ర : జడ్పీ చైర్మన్ బండా

నల్లగొండ, నవంబర్ 16:: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పర్యటనతో పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నాడని జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అన్నారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం పేరుతో పర్యటన చేస్తున్న బండి సంజయ్ రైతులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు.

వానకాలానికి సంబంధించిన మొత్తం వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని ఎప్పుడో ప్రకటించాం. ఆ దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేస్తుందన్నారు. కానీ బండి అర్థం పర్థం లేని పర్యటనలు చేస్తూ రైతుల్ని గందరగోళంలోకి నెట్టేస్తున్నాడని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు.

మొదటిగా కేంద్ర ప్రభుత్వం యాసంగి పండించే పంటను కొంటుందా లేదా అన్న విషయం స్పష్టంగా చెప్పిన తర్వాత రైతుల వద్దకు రావాలని ఆయన డిమాండ్ చేశాడు. మీరు ఎఫ్‌సీఐ నుంచి కొనుగోలు చేయకుండా మాపై బురద చల్లడం సరైన పద్ధతి కాదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల ముందు బద్నాం చేయడానికి ఈ మోసపూరిత పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ బాజ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై బీజేపీ గుండాల దాడి అమానుషం : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, నవంబర్ 16: తెలంగాణ ధాన్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా..లేదా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని మంత్రి జగదీష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. జిల్లాలో బండి సంజయ్ పర్యటనలో అతడి వెంట వచ్చిన గుండాలతో రైతుల మీద పాశవికంగా జరిపిన దాడిని మంత్రి తీవ్రంగా ఖండించారు.

మహిళలు, గిరిజనులు, దళితులు అన్న తేడా తెలియకుండా యాసంగిలో తెలంగాణా ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేస్తుందా లేదా అని నిలదీసినందుకే బీజేపీ నేతలు ఇంతటి గుండాయిజానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

భూస్వామ్య దాడులను మరిపించే పద్ధతిలో బండి సంజయ్ వెంట వచ్చిన గుండాలు జరిపిన దాడులను తిప్పికొట్టిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి మంత్రి జగదీష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట చైతన్యాన్ని మరోమారు చాటిన మహిళా రైతాంగాన్ని ఆయన అభినందించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.